


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శనివారం 22 మార్చి 2025 13 పేజీలు


# చట్ట పరిధిలో ప్రజా సమస్యలను పరిష్కరిస్తాం





**సూర్య-గోదావరిఖని:**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలోని ప్రజలు ఏ సమస్యలు ఉన్న నేరుగా స్థానిక పోలీసులను సంప్రదించి పరిష్కరించుకోవాలని, చట్ట పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారానికి పూర్తిస్థాయిలో తమ పోలీసులు కృషి చేస్తామని రామగుండం నూతన పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఇక్కడ కమిషనరేట్ కార్యాలయంలో 'సూర్య' తో ప్రత్యేకంగా ఆయన మాట్లాడారు. మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, రోడ్డు ప్రమాదాల నివారణ పై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు సీపీ తెలిపారు. 2లో

- గంజాయి విక్రయాలపై ఉక్కుపాదం
- మద్యం సేవించి వాహనాలు నడిపితే ఊరుకునేది లేదు
- తప్పు ఎవరు చేసినా చట్టపరిధిలో శిక్ష తప్పదు
- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి



- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ
- ఓటరు జాబితా సవరణపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

**సూర్య రాజన్న సిరిసిల్ల**

జిల్లాలో 18 సంవత్సరాలు నిండిన అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా ఓటు హక్కు కల్పించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. శుక్రవారం జిల్లా (మిగతా 2లో)

## జిల్లా అధికారుల ఆదేశాలతో పాఠశాలను సందర్శించిన ఎం.పి.ఓ



సూర్య ఎఫెక్ట్

- మరుగు దొడ్లు నిర్మాణానికి నివేదిక తయారీ

**సూర్య,రాయికల్**

ఈనెల 20న సూర్య దిన పత్రిక లో ప్రచురితమైన కథనానికి జిల్లా అధికారులు స్పందించారు. రాయికల్ మండలంలోని ఆలూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు మరుగుదొడ్లు(మిగతా 2లో)

## అతలాకుతలం చేసిన అకాల వర్షం

- రోడ్లు అన్నీ జలమయం
- మార్కెట్‌లో తడిసిన ధాన్యం



**సూర్య, చొప్పదండి**

శుక్రవారం సాయంత్రం కురిసిన అకాల వర్షం చొప్పదండిలో అతలాకుతలం చేసింది. సాయంత్రం 5.30 గంటల సమయంలో ఒక్కసారిగా ఉరుములు, మెరుపులతో కూడిన భారీ రాళ్ళ వాన కురిసింది. సుమారు 3 గంటల పాటు ఈ వాన కురవడంతో రోడ్లు, కాలనీలు అన్నీ జలమయం అయ్యాయి. ముఖ్యం గా పంటలు చేతికి అందే దశలో ఉండగా తీవ్ర నష్టం వాటిల్లినట్టు అధికారులు అంచనా వేస్తున్నారు. వరి,మక్క, మామిడి పంటలు దెబ్బ తినడంతో అన్న దాత ఆందోళనకు గురవుతున్నారు. వ్యవసాయ మార్కెట్లో వరి ధాన్యం వరదలో కొట్టుకు పోయింది. సంచుల్లో నింపి (మిగతా 2లో)





# చట్ట పరిధిలో ప్రజా సమస్యలను పరిష్కరిస్తాం

**సూర్య-గోదావరిఖని:** ప్రజలకు పోలీసులు ఉన్నారనే ధైర్యం, విశ్వాసం, నమ్మకం కలిగేలా పోలీసు సేవలు అందించేందుకు తనతో పాటు తన సిబ్బంది నిత్యం అందుబాటులో ఉంటారని, ఏదైనా సమాచారం ఉంటే ప్రజలు నేరుగా స్థానిక పోలీసులకు తెలియజేయాలని, ఆ సమాచారంలో కచ్చితంగా విశ్వసనీయత ఉండాలని స్పష్టం చేశారు. అనవసరపు విషయాలను పోలీసుల దృష్టికి తీసుకువచ్చి విలువైన సమయాన్ని వృధా చేయవద్దని ప్రజలను కోరారు. తప్పు చేస్తే ఎవరైనా.. ఎంతటి వారైనా... ఉపేక్షించేది లేదని, చట్ట విరుద్ధ కార్యకలాపాలలో పోలీసుల భాగస్వామ్యం ఉన్నట్లు తెలితే ఎట్టి పరిస్థితుల్లో పేక్షించేది లేదని, అట్టి శాఖ పరమైన కఠిన చర్యలు ఉంటాయని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా హెచ్చరించారు. మంచి పనులు చేస్తే అవార్డులు, రివార్డులు ఉంటాయని చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే మాత్రం ఉపేక్షించేది లేదని మరో మారు హెచ్చరించారు. గంజాయి అక్రమ రవాణా పై ఉక్కు పాదం మోపడమే కాకుండా, గంజాయి సేవించే వారిపై కూడా చర్యలు తప్పు తీసుకోవడం జరుగుతుందని, రామగుండం కమిషనరేట్ లో గంజాయి అనే పదమే వినపడకుండా మత్తు పదార్థాల నియంత్రణకు డ్రగ్స్ కంట్రోల్ టీంను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా గంజాయి విక్రయదారులపై పీడీ యాక్ట్ అమలు చేస్తామని హెచ్చరించారు. రహదారి ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడమే కాకుండా మద్యం సేవించి వాహనాలు నడిపిన వారు ఎవరైనా, ఎంతటి వారైనా కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని చెప్పారు. వరంగల్ కమిషనరేట్ పరిధిలో తాను గత ఆర్థిక సంవత్సరం కంటే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 17 శాతం రహదారి ప్రమాదాలు తగ్గేలా చర్యలు తీసుకోవడం జరిగిందని



తెలిపారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో కూడా రహదారి ప్రమాదాల నివారణకు సంబంధిత అన్ని ప్రభుత్వ శాఖల సహకారంతో కృషి చేయడం జరుగుతుందని చెప్పారు. ప్రాణనష్టాలను తగ్గించడానికి ట్రాఫిక్ చట్టాలను కట్టుదిట్టంగా అమలు చేసేందుకు రోడ్ సేఫ్టీ వింగ్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని కూడా తెలిపారు. రౌడీలు, గుండాలు, వైట్ కలర్ నేరాలకు పాల్పడే వ్యక్తులు తమ పద్ధతులు మార్చుకోవాలని, లేకుంటే చట్ట పరిధిలో వారి పట్ల కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని సీపీ హెచ్చరించారు. రామగుండం కమిషనరేట్ లో పనిచేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది సమర్థవంతంగా పోలీసు సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నారని, ప్రజలు చట్ట పరిధిలో వారి సమస్యలు పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి

**(మొదటి పేజీ తరువాయి)**

కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో ఓటర్ జాబితా సవరణ పై రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ,జిల్లాలో ఓటర్ జాబితా సవరణ పకడ్బందీగా జరగాలని, ప్రజాస్వామ్య విలువలు నెలకొల్పేందుకు ఓటర్ జాబితా చాలా కీలకమని, సరైన ఓటర్ జాబితాతో ఎన్నికల నిర్వహిస్తే ప్రజాస్వామ్యం నిలబడుతుందని అన్నారు. ఓటర్ జాబితా, పారదర్శకమైన పోలింగ్ సిబ్బంది, ఈవిఎం యంత్రాలు, బ్యాలెట్ ఎన్నికల వ్యవస్థకు కీలకమని కలెక్టర్ అన్నారు. ఎన్నికల సమయంలో కాకుండా ఓటర్ జాబితా సవరణ పై రాజకీయ నాయకుల ప్రతినిధులు ఎప్పటికప్పుడు సమీక్ష చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఓటర్ జాబితా నుంచి పేర్లు తొలగించే సమయంలో తప్పనిసరిగా నిర్దేశిత మార్గదర్శకాలు పాటించాలని అన్నారు. ఓటరు జాబితాలో డబల్ ఎంట్రీ ల తొలగింపుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. మన జిల్లాలోనే కాకుండా ఇతర రాష్ట్రాల్లో కూడా కొంతమందికి ఓట్లు ఉన్నట్లు వస్తున్న ఫిర్యాదులను జాతీయ ఓటర్ సర్వీస్ పోర్టల్ వివరాలు పరిశీలిస్తూ పరిష్కరిస్తామని అన్నారు. ప్రతి సంవత్సరం 4 సార్లు ఓటర్ జాబితా సవరణ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజాప్రతినిధుల చట్టం 1950 సెక్షన్ 31 ప్రకారం ఓటర్ నమోదు సమయంలో తప్పుడు సమాచారం అందిస్తే నేరమని, మోసపూరిత ఉద్దేశాలతో రెండు చోట్ల ఓటు హక్కు కల్గి ఉండే ఓటర్ల వివరాలు ఆధారాలతో అందిస్తే తప్పనిసరిగా విచారించి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. మన రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో వేములవాడ, సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయని, వీటి పరిధిలో ఇప్పటివరకు 2 లక్షల 30 వేల 157 మంది పురుష ఓటర్లు, 2 లక్షల 47 వేల 977 మంది మహిళా ఓటర్లు, 38 మంది ఇతరులు మొత్తం 4 లక్షల 77 వేల 182 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. గత అసెంబ్లీ, పార్లమెంట్ , ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులు వ్యయ వివరాలు నిర్దిష్ట సమయంలో నమోదు చేయాలని , లేని పక్షంలో రాబోయే ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కోల్పోతారని కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు బూత్ స్థాయి ఏజెంట్లను నియమించాలని కోరారు. ఓటర్ జాబితా సవరణపై ఎటువంటి సందేహాలు ఫిర్యాదులు సూచనలు ఉన్న తెలియజేయాలని అన్నారు. ఈ సమావేశంలో సిరిసిల్ల వేములవాడ ఆర్డీవోలు రాధాబాయి రాజేశ్వర్ భాజాపా పార్టీ ప్రతినిధి నాగుల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి సంపత్, భారస పార్టీ ప్రతినిధి రాజన్న, బి.ఎస్.పి పార్టీ ప్రతినిధి రమేష్, సి.పి.ఐ(ఎం) పార్టీ ప్రతినిధి రమణ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎలక్షన్ సిబ్బంది రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

### బడ్జెట్‌లో దాదాపు ఎనిమిది వందల కోట్లు కరీంనగర్‌కు కేటాయిస్తే

# గంగులకు కళ్లు కనిపిస్తలేవా?


**- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

బడ్జెట్ లో కరీంనగర్ కు దాదాపు ఎనిమిది వందల కోట్లు కేటాయించినా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కరీంనగర్ కు గుండు సున్నా అని ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మండిపడ్డారు.శుక్రవారం ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరీంనగర్ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ కు 179 కోట్లు,శాతవాహన యూనివర్సిటీకి 35 కోట్లు,వరంగల్ కరీంనగర్ స్పోర్ట్స్ స్కూల్స్ కు 41 కోట్లు శ్రీపాద ఎల్లంపల్లి మరియు శ్రీరాంసాగర్ ఫ్లడ్ ఫ్లో కెనాల్ కు 548 కోట్లు కేటాయించడం జరిగిందని మానేర్ రివర్ ఫ్రంట్ కు గతంలో కేటాయించిన నిధులు పూర్తిగా ఖర్చు కాలేదని అందుకే కేటాయించలేదని గంగుల కమలాకర్ కళ్లున్న కబోదిలాగా మాట్లాడుతున్నారని నరేందర్ రెడ్డి



విమర్శించారు.కరీంనగర్ రూరల్ మండలంలోని అన్ని గ్రామాలకు సాగు నీళ్లిచ్చే విషయంలో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని గతంలో తాగునీటికి సాగు నీటికి ప్రజలు ఇబ్బందులు పడ్డప్పుడు మేము ధర్నాలు చేసినా పట్టించుకోలేదని కరీంనగర్ లో త్రాగు నీటికి ఇబ్బంది కలిగి పంప్ హౌస్ లో బూస్టర్లకు కూడా నీళ్లు అందని పరిస్థితి ఉంటే మున్సిపల్ ముందు ధర్నాలు చేశామని ఆరోజు పట్టించుకోని గంగుల ఇప్పుడు ఆ అవసరం ఏర్పడకున్నా విమర్శించడం విడ్డూరంగా ఉందని నరేందర్ రెడ్డి మండి పడ్డారు. స్మార్ట్ సిటీ పనులలో అవినీతి,కేబుల్ బ్రిడ్జి ప్రారంభించిన నెలకే అప్రోచ్ రోడ్డు కుంగడం,కేబుల్ బ్రిడ్జి కి ఆరు కోట్లతో పెట్టిన డైనమిక్ లైట్లు పనిచేయకపోవడం,సుందరీకరణ పేరుతో కోట్లు ఖర్చు చేయడం ఇవన్నీ మీవల్లే సాధ్యమైందని నరేందర్ రెడ్డి దుయ్యబట్టారు. గతంలో పింకు చొక్కా వాళ్ళకే బిసి బంధు,దళిత బంధు ఇచ్చారని ఇప్పుడు రాజీవ్ యువ వికాసం ద్వారా అర్హులైన వారందరికీ రుణాలు మంజూరు చేసి ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లా సమగ్రాభివృద్ధికి మంత్రులు శ్రీధర్ బాబు,ఉత్తమ్ కుమార్ రెడ్డి,పొన్నం ప్రభాకర్ నిరంతరం కృషి చేస్తున్నారని రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధికి కృషి చేస్తామని నరేందర్ రెడ్డి అన్నారు.ఈ విలేకరుల సమావేశంలో శ్రవణ్ నాయక్,కాంరెడ్డి రాంరెడ్డి,స్వామి గౌడ్,దన్న సింగ్,ఆర్ల మల్లేశం,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,కుర్ర పోచయ్య,దండి రవీందర్,కీర్తి కుమార్,పెద్దిగారి తిరుపతి,మామిడి సత్యనారాయణ రెడ్డి,అనిల్ కుమార్,హనీఫ్,సాయిరాం,రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# రాజయ్య సేవలు మరువలేనివి

**సూర్య, హుజురాబాద్ రూరల్:** హుజురాబాద్ మండలం పెద్ద పాపయ్యపల్లి గ్రామానికి చెందిన జమేదార్ గా పదవి విరమణ పొందిన ముప్పు రాజయ్య సేవలు మరువలేనివని పలువురు వక్తలు అన్నారు. శుక్రవారం హుజురాబాద్ పట్టణ శివారులోని విశేష కన్వెన్షన్ హాల్ లో రాజయ్య పదవి విరమణ సన్మాన సభ జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తన విధి నిర్వహణలో రాజయ్య అంకిత భావంతో పనిచేశారని, ఆయన తన పదవి కాలంలో ఎలాంటి రిమార్కులు లేవని అన్నారు. విధి నిర్వహణతో పాటు రాజయ్య ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో కూడా పాలుపంచుకునేవాడని అన్నారు. ఆయన సేవలు అందరికి ఆదర్శప్రాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సంగెం ఐలయ్య, బిసి నాయకులు ఎస్. సత్యనారాయణ, సారంగపాణి, విద్యానంద్, టి. హరి ప్రసాద్ పాల్గొన్నారు.

## అతలాకుతలం చేసిన అకాల వర్షం

**(మొదటి పేజీ తరువాయి)**

ఉన్న ధాన్యం తడిసి పోయింది. వందల ఎకరాల్లో మామిడి తోటలు నేల రాలయి.మరో వైపు ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురవడంతో అధికారులు విద్యుత్ నిలిపి వేశారు.దింతో చొప్పదండిలో అంధకారం నెలకొంది.

## జిల్లా అధికారుల ఆదేశాలతో పాఠశాలను సందర్శించిన ఎం.పి.ఓ

**(మొదటి పేజీ తరువాయి)**

లేక అవస్థలు పడుతున్న వైనం పై సూర్య దినపత్రిక లో "ఒంటికైన..రెంటికైన గుక్క పట్టాల్సిందే..!,73 మంది విద్యార్థిని,విద్యార్థులకు రెండు మరుగుదొడ్లు, కాలకృత్యాల కోసం ఆరు బయటకు వెళ్లాల్సిందే,

**భయ భ్రాంతులకు గురవుతున్న తల్లితండ్రులు,**

అవస్థలు పడుతున్నా విద్యార్థులు, ఉన్నతాధికారులు,దాతలు స్పందించాలి అనే కథనం ప్రచురితం అయ్యింది.కాగా ఇట్టి కథనానికి స్పందించిన జిల్లా డి.ఆర్.డి.ఓ.రఘువరన్ స్పందించి, పాఠశాలలో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను తెలుస ుకొని, నివేదిక పంపించాలని ఆదేశించడం తో మండల పరిషత్ అధికారిని కే.సుష్మ పాఠశాలను సందర్శించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థుల నుండి వివరాలు సేకరించారు. విద్యార్థులకు సరిపడ మరుగుదొడ్లు లేవని, విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను గుర్తించా మని, ఇట్టి నివేదికను జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులకు అందజేసి విద్యార్థుల ఇబ్బందులను తొలగిస్తామని ఆమె తెలిపారు.రెండు రోజుల్లోగా సమస్య పరిష్కారం అయ్యే విధంగా,నూతన మరుగుదొడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యే విధంగా అధికారులకు విన్నవిస్తామని ఆమె తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాలలో విద్యను అభ్యసించడానికి నాలుగు గ్రామాల నుండి వస్తున్న విద్యార్థులు పడుతున్న అవస్థలు,తల్లిదండ్రులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లే విధంగా వార్త కథనాన్ని ప్రచురించిన "సూర్య" దినపత్రికకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## మణుగూరు పికె ఓసీపీ-4 లో వాటర్ ట్యాంకర్ బోల్తా

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ మణుగూరు పికె ఓసీపీ-4 లో ఓబీ పనులు నిర్వహిస్తున్న దుర్గా ఆఫ్ లోడింగ్ కంపెనీ లో శుక్రవారం వాటర్ ట్యాంక్ అదుపు తప్పి బోల్తా పడింది. తృటిలో ప్రమాదం తప్పింది.



వాటర్ ట్యాంకర్ నడుపుతున్న ఆపరేటర్ కి స్వల్ప గాయాలు అయ్యాయి. వెంటనే స్థానిక హాస్పిటల్ కి తరలించి ప్రథమ చికిత్స చేయించారు.

# నిర్ణిత సమయంలో వస్త్ర ఉత్పత్తులు పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**

**- ప్రభుత్వ ఆర్డర్ల పురోగతి పై సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ వ్యాపారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

సిరిసిల్ల జిల్లా చేనేత వస్త్ర పరిశ్రమకు ప్రభుత్వం కేటాయించిన ఆర్డర్లను నిర్ణిత సమయంలో వస్త్ర ఉత్పత్తులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రభుత్వ ఆర్డర్ల పురోగతిపై సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, సమగ్ర శిక్ష శాఖ, సంక్షేమ శాఖలకు



సంబంధించి ప్రభుత్వం వస్త్ర పరిశ్రమకు అందించిన ఆర్డర్ల వస్త్ర ఉత్పత్తిని నిర్ణీత సమయంలో పూర్తిచేసి సప్లై చేయాలని కలెక్టర్ సూచించారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద మహిళా సంఘాలకు ఒక్కొక్కరికి రెండు చీరలు చొప్పున పంపిణీ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించి సంబంధిత ఆర్డర్‌ను సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు కేటాయించడం జరిగిందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద చీరల పంపిణీ కోసం సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలకు వచ్చిన ఆర్డర్ పనులను వెంటనే ప్రారంభించి నిర్ణీత సమయంలో గడువులోగా ఉత్పత్తి చేసి సప్లై చేయాలని అన్నారు. ఈ సమావేశంలో చేనేత జౌళి శాఖ అధికారి రాఘవరావు, టెస్కో ప్రతినిధి శంకరయ్య,వస్త్ర పరిశ్రమ వ్యాపారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గురుకులాల సమస్యలను పరిష్కరించాలి

**- వల్లం అన్నపూర్ణ**

**సూర్య సిరిసిల్ల టౌన్**

చిన్న బోనాల గురుకుల పాఠశాలలో జరిగిన సంఘటన సభ్యసమాజం తలదించుకునేలా ఉందని,రాష్ట్ర వ్యాప్తంగా గురుకులాలను రాష్ట్ర ప్రభుత్వం గాలికి వదిలేసిందనీ బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు వల్లం అన్నపూర్ణ అన్నారు.సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పల్లం అన్నపూర్ణ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గురుకులాల్లో ఎన్నో సంఘటనలు జరుగుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని అన్నారు. చిన్న బోనాల గురుకుల పాఠశాలలో విద్యార్థినిపై కుక్క దాడి చేసి గాయపరిచిన ఘటనపై ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదన్నారు. గురుకులాల్లో చదివే విద్యార్థిని విద్యార్థులకు రక్షణ కరువైందనీ, ఇప్పటికే పలు గురుకులాల్లో



విద్యార్థులు పాము కాటుకు గురికాగా మరికొంత మంది విష ఆహారం తిని అస్వస్థతకు గురయ్యారని ఆరోపించారు. మేమంతా చిన్న బోనాల గురుకుల పాఠశాలను పరిశీలించడానికి వెళ్లగా మమ్ములను లోపలికి వెళ్ళకుండా ప్రిన్సిపాల్ అడ్డుకున్నారనీ అరోపించారు.చిన్న బోనాల గురుకుల పాఠశాల విద్యార్థినిలు అనేక ఇబ్బందులు పడుతున్నారనీ. విద్యార్థులకు సరిపడా టాయిలెట్స్ లేవని,ఉడికి ఉడికని అన్నం పెడుతున్నారని,చివరికి విద్యార్థుల తల్లిదండ్రులను లోపలికి రాకుండా చెట్ల కిందే మాట్లాడి పంపిస్తున్నారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి గురుకులాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని లేకపోతే భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని పల్లం అన్నపూర్ణ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు పందుగ మాధవి,జిల్లా కార్యదర్శి దుంపెన స్రవంతి, పట్టణ అధ్యక్షురాలు వేముల వైశాలి, ఎల్లారెడ్డిపేట అధ్యక్షురాలు దాసరి పూర్ణిమ, కోనరావుపేట అధ్యక్షురాలు తీగల జయశ్రీ, వేములవాడ పట్టణ అధ్యక్షురాలు వెల్ది రాధిక, ఎల్లారెడ్డిపేట సీనియర్ నాయకురాలు బర్కం సంగీత,బిజెపి మహిళా నాయకురాలు కర్నే హరీష తదితరులు పాల్గొన్నారు.

# యార్న్ డిపో ప్రయోజనాలు ఎవరికోసం?

**- చేనేత పవర్లూమ్ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి పంతం రవి**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో ఏర్పాటు చేసిన యార్న్ డిపో ప్రయోజనాలు ఎవరికోసమని లాల్ బావుట చేనేత,పవరలూమ్ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి పంతం రవి ప్రశ్నించారు. శుక్రవారం సిరిసిల్ల పట్టణంలోని కార్మిక భవనంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆర్డర్లను ఉత్పత్తి చేసేందుకు పేద నేత కార్మికుల కోసం ఏర్పాటు చేసిన యార్న్ డిపో మళ్ళీ బడా బాబుల కోసమే పనిచేస్తుందని ఆరోపించారు. ఇందిరా మహిళా శక్తి చీరల కోసం ప్రభుత్వం ఇచ్చిన ఆర్డర్లకు అవసరమైన నూలును ఈ యార్న్ డిపో నుంచి సరఫరా చేయవలసి ఉండగా, చేనేత జౌళి శాఖ



అధికారులు డబ్బున్న పెద్ద సేట్లకే యార్న్ సరఫరా చేస్తున్నారని ఆరోపించారు. దీంతో పేద ఆసాములు కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇలాగే ప్రవర్తించిన చేనేత జౌళి శాఖ అధికారులు ఆ ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చారని, మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వానికి అప్రతిష్ట తెచ్చేలా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. మరోవైపు వర్క్ టు ఓనర్ పథకం కోసం నిర్మించిన షెడ్లనుసెస్ సంస్థ గోదాములుగా మార్చడాన్ని ఆయన ఖండించారు. గతంలో బతుకమ్మ చీరలు నేసిన కార్మికులకు వెంటనే 10 శాతం యార్న్ సబ్సిడీని విడుదల చేయాలని ఈ సందర్భంగా పంతం రవి డిమాండ్ చేశారు. మరోవైపు బడ్జెట్లో చేనేత జౌళి శాఖకు కేవలం 371 కోట్ల రూపాయలు కేటాయించడం పట్ల ఆయన అసహనం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని మహిళలందరికీ సంవత్సరానికి రెండు చీరలు అందజేస్తామన్న ప్రభుత్వ లక్ష్యం ఈ బడ్జెట్ తో ఎలా నెరవేరుతుందని ఆయన ప్రశ్నించారు. ఈ సమావేశంలో సంఘం అధ్యక్షుడు అధ్య వేణు, సీనియర్ నాయకులు నల్ల చంద్రమౌళి, సదానందం,అల్లే వేణు తదితరులు పాల్గొన్నారు.

## సజావుగా పదో తరగతి పరీక్షలు

**- ఒక సబ్జెక్ట్ పూర్తయిందని విద్యార్థుల ఉత్సాహం**

**- పది పరీక్షలు తొలిరోజు సజావుగా సాగాయి**

**సూర్య, ముస్తాబాద్**



ముస్తాబాద్ మండలంలో పది పరీక్షలు తొలిరోజు సజావుగా సాగాయి. విద్యార్థులు సైతం ఎటువంటి ఒత్తిడి లేకుండా నిర్ణీత సమయానికి గంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకున్నారు. 2 పరీక్షా కేంద్రాల్లో 534 మంది హాజరు కావల్సి ఉండగా 533 మంది హాజరయ్యారు. ఒక్కరు గైర్హాజరయ్యారు. పరీక్ష ముగిసిన తర్వాత ఒక సబ్జెక్ట్ అయిపోయిందని విద్యార్థులు ఉత్సాహంగా ఉన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద తాగునీరు, వైద్య సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ప్రైవేటు పాఠశాలల విద్యార్థులను వారి వాహనాల్లో పరీక్ష కేంద్రాలకు తరలించారు. చాలామందిని తల్లిదండ్రులే తీసుకెళ్లారు.

## ఖాళీ బిందెలతో మహిళల నిరసన

**సూర్య గంభీరావుపేట**



తాగునీటి ఎద్దడి తీర్చాలని కోరుతూ గంభీరావుపేట మండల కేంద్రం లోని 9వ వార్డ్ మహిళలు శుక్రవారం ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తంచేశారు. గల్లీలో బోరు మోటరు చెడిపోవడంతో చాలా రోజులుగా తాము నీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తాగునీటి సమస్యను పరిష్కరించాలని పలుమార్లు గ్రామ పంచాయతీ సిబ్బందికి విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇప్పుడే పరిస్థితి ఇలా ఉంటే వేసవిలో ఎలా ఉంటుందోనని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బోరుమోటరును రిపేరు చేయించి, నీటిని సరఫరా చేయాలని కోరుతున్నారు.

## మండల ముదిరాజ్ సంఘ అధ్యక్షుడి ముందస్తు అరెస్ట్

**సూర్య చందుర్తి**



ముదిరాజు (తెనుగు) కులస్తులను బిసి-డి నుండి బీసీ-ఏలోకి మార్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసే పిలు పుతో చందుర్తి ముదిరాజు సంఘ మండల అధ్యక్షుడు తుపాకుల రవి పలువురి నాయకులను కలిసే క్రమం లో అతనిని శుక్రవారం రోజున చందుర్తి ఎస్ఐ అంజయ్య ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ అరెస్టుతో ఉద్యమము ఆగదని ముదిరాజ్ కులస్తుల స్థితిగతులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఈ సం దర్భంగా అన్నారు.

## పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలి

**- చందుర్తి సీఐ జి. వెంకటేశ్వర్లు**

**సూర్య చందుర్తి**

వేసవిలో సెలవులు రావడంతో పిల్లలు ఈత నేర్చుకోవడానికి చెరువులు, కాలువలు, బావులు, వాగులు వద్దకు వెళ్తుంటారు. అలాంటప్పుడు అనుభవం ఉన్న ఈత వచ్చిన వారి సమక్షంలోనే ఈత నేర్చుకోవాలని ఆడుకుంటూ ఈతలకు వెళ్లే అవకాశం ఉంటుంది అని ఈత రాక పిల్లలు నీటిలో మునిగి ప్రమాదాలకు గురై చనిపోయే అవకాశాలు ఉంటాయి కాబట్టి తల్లిదండ్రులు వారి యొక్క పిల్లల పట్ల జాగ్రత్త వహించాలని చందుర్తి సి ఐ వెంకటేశ్వర్లు పాత్రికేయుల సమావేశంలో అన్నారు.

## మొదటి రోజు పది పరీక్షలు ప్రశాంతం...

**- ఒకరు గైర్హాజరు**

**సూర్య బోయినపల్లి**

మండలంలో శుక్రవారం నుండి ప్రారంభమై పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. పరీక్ష కేంద్రాలను వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్, ఎస్ఐ పృథ్వీధర్ గౌడ్‌లు సందర్శించారు. మండలంలో మొత్తం 249 పదవ తరగతి విద్యార్థులు ఉండగా మొదటి రోజు ఒకరు గైర్హాజరు



అయ్యారు. విలాసాగర్‌లో 83 మంది విద్యార్థులు బోయినపల్లిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రంలో 166 మంది విద్యార్థులకు గాను 165 మంది పరీక్షలకు హాజరయ్యారు. పరీక్షకు అరగంట ముందు విద్యార్థులను క్షుణ్ణంగా పరిశీలించి పరీక్ష కేంద్రంలోకి అనుమతించారు. విలాసాగర్ పరీక్ష కేంద్రంలో ఎనిమిది మంది ఇన్విజిలెటర్లు, బోయినపల్లి పరీక్ష కేంద్రంలో 12 మంది ఎనిమిది లీటర్లను నియమించినట్లు మండల విద్యాధికారి తెలిపారు. మండలంలోని తొమ్మిది ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, కస్తూర్బా గాంధీ విద్యాలయం ఒక ప్రైవేట్ పాఠశాల ఆదర్శ పాఠశాలల విద్యార్థులు రెండు పరీక్ష కేంద్రలలో పరీక్షలు రాశారు. విద్యార్థులకు తరగతిలో ఫ్యాన్లు వెలుతురు కోసం ట్యూబ్ లైట్స్, తాగునీటి సౌకర్యం, ఆరోగ్య సిబ్బందిని నియమించారు. బోయినపల్లిలో మూడు సీసీ కెమెరాలు, విలసాగర్‌లో ఒక సీసీ కెమెరాను ఏర్పాటు చేశారు.

## నాలుగేళ్లుగా రుణాలు లేక మోసపోయిన దళిత యువత

### - ప్రజాసంఘాల జేపీసీ రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్



**సూర్య జగిత్యాల ప్రతినిధి**

గత ప్రభుత్వం తప్పిద్ధం వల్ల రుణాల మంజూరు లేక అర్హులైన దళిత యువత నాలుగేళ్లుగా మోసపోయారని ప్రజా సంఘాల జేపీసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ ఆరోపించారు. దళిత యువతలో వృత్తి నైపుణ్యాలను గుర్తించి 2020-21గాను ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాల ఇంటర్వ్యూలలో అర్హత పొందిన యువతకు ప్రభుత్వం బ్యాంకులలో సబ్సిడీ రుణాలు మంజూరు చెక్‌లు వేశారు తప్ప నిధులు విడుదల చేయలేదని విమర్శించారు. శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని టిఎవైఎస్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కొంగర పవన్, టిపిఎస్ జేపీసీ జిల్లా అధ్యక్షులు బోనగిరి మల్లారెడ్డితో కలిసి పేట భాస్కర్ పాత్రికేయులతో మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ ఇంటర్వ్యూలలో సెలెక్ట్ అయిన యువత రుణాలు మంజూరు అవుతాయని గంపెడు ఆశతో అప్పులు చేసి బ్యాంకులలో డిపాజిట్‌లు చేశారని ఇప్పటికి వడ్డీలు కడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జగిత్యాల జిల్లా లోనే దాదాపు నూట యాభై మంది అర్హులు వున్నరని ఇకనైనా సబ్సిడీ రుణాలు మంజూరు చేస్తారనే భరోసాలో వున్న యువతకు ప్రభుత్వం ఈమధ్యనే రాజీవ్ యువ వికాస్ పేరిట కొత్త పథకం ప్రారంభించడంతో ఇన్నాళ్లుగా నిధుల మంజూరుకై నిరీక్షించిన యువతలో నిరాశే మిగిలిందన్నారు. అర్హులై బ్యాంకులో డిపాజిట్ చేసిన లబ్ధిదారులకు రాజీవ్ యువ వికాస్ లోనైన మొదటి అవకాశం కల్పించాలని పేట భాస్కర్ ప్రభుత్వాన్ని కోరారు. గత ప్రభుత్వ తప్పిదాల వల్ల ఎస్సీ కార్పొరేషన్ ను పూర్తిగా నిర్వీర్యం చేసేలా వ్యవరించి గత నాలుగేళ్లుగా రుణాలు మంజూరు చేయక దళిత యువతను మోసం చేసిందని ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా దళిత యువతను అదుకోవాలని భాస్కర్ విజ్ఞప్తి చేశారు.

## ఈబీసీ వర్గాలకు రాజీవ్ వికాస్ పథకం అమలు చేయాలి

### - ప్రభుత్వాన్ని కోరిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు గాను రుణాలు అందించే రాజీవ్ యువ వికాస్ పథకాన్ని ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు కూడ వర్తింపజేయాలనీ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం జీవన్ రెడ్డి శాసన మండలిలో రాజీవ్ యువ వికాస్ పథకం గూర్చి మాట్లాడారు. ప్రభుత్వం బీసీ, ఎస్సి, ఎస్టీ, మైనార్టీ వర్గాలలోని యువకులకు స్వయం ఉపాధికోసం ?5 లక్షల రుణాలు ఇచ్చి ఉపాధి మార్గాలా ద్వారా ప్రోత్సహించడం అభినందించాల్సిందేనని పేర్కొంటూ (ఆర్థికంగా వెనుక బడిన వారికి) ఈబీసీ వర్గాల యువతకు సైతం కల్పించి వారిని ఆదుకోవాలని జీవన్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఓసిలోని పేద, మధ్యతరగతి వర్గాల మనసులలో ఉన్న బాదను అర్థం చేసుకొని రాజీవ్ యువ వికాసం పథకంలో అర్హత కలిగించాలని ప్రభుత్వానికి విన్నవించారు. రాజీవ్ యువ వికాస్ పథకాన్ని ఆర్థికంగా వెనుకబడిన కులాలకు అందించి స్వయం ఉపాధితో ప్రోత్సహించాలని ప్రభుత్వానికి సూచించిన జీవన్ రెడ్డికి ఆర్య వైశ్య మహాసభ హక్కుల పోరాట కమిటీ కన్వీనర్ ఉత్తూరి గంగాధర్ కృతజ్ఞతలు తెలిపారు.

### సెమిస్టర్ ఫలితాలలో సత్తా చాటిన రామకృష్ణ విద్యార్థులు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

శాతవాహన యూనివర్సిటీ నిన్న విడుదల చేసిన 1,3,5వ సెమిస్టర్ ఫలితాలలో జగిత్యాల రామకృష్ణ డిగ్రీ అండ్ పీజీ కళాశాల విద్యార్థులు యూనివర్సిటీ స్థాయిలోఉత్తమ ఫలితాలను సాధించి తమ సత్తా చాటారు. బిఎస్సి విభాగంలో బత్తుల శరోన్ 9.16, ఎర్ర ఐశ్వర్య 9.05,బోదాసు పవిత్ర 9.02, బికామ్ విభాగంలో హస్నా మహవీను 9.14,పూదరి పల్లవి 9.04లతో పాటు అనేకమంది విద్యార్థులు డిస్టింక్షన్ పొందినారు. ఫలితాలలో కళాశాల అత్యధిక ఉత్తీర్ణత శాతాన్ని సాధించింది. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ,డైరెక్టర్ పల్లెర్ల నరేష్, ప్రిన్సిపాల్ కొక్కుల రాజేందర్ అధ్యాపక బృందం సిబ్బంది అభినందించారు.

### ఐలమ్మ పోరాట పటిమతో సమిష్టి ఉద్యమాలకు రజకులు సిద్ధం కావాలి

**- రాష్ట్ర అధ్యక్షులు పూసాల సంపత్**



**సూర్య, రాయికల్**

తెలంగాణ రజక సంఘం గ్రామ స్థాయి చైతన్య సదస్సులలో భాగంగా రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామంలో రజక సంఘం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు పూసాల సంపత్ మాట్లాడుతూ గ్రామాలలో రజకులు సమిష్టి పోరాటాలకు సిద్ధం కావాలని,ప్రభుత్వం రజకుల సమస్యలను పరిష్కరించాలని బడ్జెట్లో 1000 కోట్లు కేటాయించాలని బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ కి విన్నవించినప్పటికీ,2500 కోట్లు కేటాయించటం పట్ల అసహనం వ్యక్తం చేశారు.ప్రభుత్వం రజక కార్పొరేషన్ కి పాలకవర్గాన్ని నియమించాలని,నిధులు కేటాయించాలని,సబ్సిడీ రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.రజక సాయిధ పోరాట వీరనారి ఐలమ్మ పోరాట పటిమను అలవర్చుకొని వచ్చే స్థానిక ఎన్నికల్లో వార్డు మెంబర్స్, ఎంపీటీసీ,సర్పంచ్ గా పోటీ చేయాలని సూచించారు.మడేలేశ్వర స్వామి దేవాలయాలకు ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు బండపల్లి మల్లేశ్వరి,బొడ్డుపల్లి జగన్,అలువాలా హన్మాండ్లు, కదుర్క గంగరాజం,విజయ్ కుమార్,రాములు,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ ఉద్యమ జేపీసీ జిల్లా జాయింట్ సెక్రటరీగా ఆనంద్

**సూర్య సారంగాపూర్**



తెలంగాణ ఉద్యమ జేపీసీ జిల్లా జాయింట్ సెక్రటరీగా సారంగాపూర్ మండలం రంగపేట గ్రామానికి మద్దెల ఆనంద్ రాజును నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలంగాణ ఉద్యమ జేపీసీ జిల్లా అధ్యక్షులు కొండ ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ జేపీసీ జాయింట్ సెక్రెటరీ మద్దెల ఆనంద్ రాజు మాట్లాడుతూ తనపై ఈ పదవి ఇచ్చినందుకు జిల్లా నాయకత్వానికి రాష్ట్ర నాయకత్వానికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసిన త్యాగధనులు గుర్తించి వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమ జె ఏ సీ జిల్లా అధ్యక్షుడు కొండ ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఆయన వెంట ఉద్యమ జే ఏ సి జిల్లా ప్రధాన కార్యదర్శి సూరమల్ల సత్యానారాయణ,జిల్లా కార్యదర్శి సాంబారి గంగాధర్ ఉన్నారు.

### సూర్యోదయలో రంజాన్ వేడుకలు..

**సూర్య మెట్‌పల్లి**



పట్టణంలోని సూర్యోదయ హైస్కూల్‌లో ముందస్తు రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని ముస్లిం విద్యార్థులకు టీచర్లకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ దొంతుల రాజకుమార్, డైరెక్టర్ చర్లపల్లి రాజేశ్వర్ గౌడ్, ప్రిన్సిపల్ విజయ కుమారి,ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### ప్రశాంతంగా ప్రారంభమైన ఎస్సెస్సి పరీక్షలు

**సూర్య - కథలాపూర్**

మండలంలో పదవ తరగతి పరీక్షలు శుక్రవారం ప్రశాంతంగా ప్రారంబమైనట్లు ఎం ఈ వో శ్రీనివాస్ తెలిపారు. మండల కేంద్రంలో నాలుగు పరీక్ష కేంద్రాలు ఉండగా కేంద్రంలో రెండు, గంబీర్ పూర్, అంబారి పేట ఒక్కొక్క కేంద్రంలు ఉన్నాయని అన్నారు. మొత్తం 456 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావలసి ఉండగా అంబారీ పేట పరీక్ష కేంద్రంలో ఒక విద్యార్థి గైర్హజర్ అయ్యారని తెలిపారు.

### ఎస్సెస్సి పరీక్ష కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల పట్టణంలోని ఓల్డ్ హై స్కూల్, పురాణి పేట ప్రభుత్వ హై స్కూల్, కోరుట్ల పట్టణంలోని ఎస్ ఎఫ్ ఎస్ ప్రైవేట్ హై స్కూల్లో జరుగుతున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్ష కేంద్రలను జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ శుక్రవారం పరిశీలించారు. జిల్లాలో మొత్తం 11,855 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని వీరి కోసం 67 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది కలెక్టర్ అన్నారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతత వాతావరణంలో జరుగుతున్నాయనీ, ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కలెక్టర్ వెంట జగిత్యాల ఆర్డిఓ మధుసూదన్, జిల్లా విద్యా శాఖ అధికారి రాము, ఎమ్మార్వో రామ్మోహన్ తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### రెవెన్యూ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

**- మున్సిపల్ కమిషనర్ మోహన్**

**సూర్య మెట్‌పల్లి**

ఆస్తి పన్ను సమస్యలపై ఈ నెల 24, 25 తేదీలలో పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించే రెవెన్యూ మేళాను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ మోహన్ కోరారు. ఈ రెవెన్యూ మేళాలో ఆస్తి పన్ను సమస్యలు పరిష్కరించుకునేందుకు అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### కొండగట్టు అంజన్నను దర్శించుకున్న బోనగిరి జూనియర్ అసిస్టెంట్ సివిల్ జడ్జి కవిత

**సూర్య మల్యాల**



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని శుక్రవారం బోనగిరి జూనియర్ అసిస్టెంట్ సివిల్ జడ్జి కవిత కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికి ఆలయ అర్చకులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్, ఆలయ అర్చకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఆయిల్ ఫాం పంట సాగుతో అధిక ఆదాయం

**- మండల వ్యవసాయాధికారి యోగిత**

**సూర్య-కథలాపూర్**



ఆయిల్ ఫాం పంట సాగుతో రైతులు అధిక ఆదాయం పొందవచ్చని మండల వ్యవసాయాధికారి యోగిత పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సిరికొండ గ్రామంలో రైతులకు ఆయిల్ ఫాం పంటపై అవగాహన కల్పించారు. ఆనంతరం ఆమె మాట్లాడుతూ ఆయిల్ ఫాం మొక్కలను లోహియా అడిబుల్ ఆయిల్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సబ్సిడీపై అందిస్తు న్నారని అన్నారు. ఒక ఎకరాకు 57 మొక్కలను నాటాలని ఒక మొక్కను రూ 20ల చొప్పున రూ 1140 డిడి రూపంలో కట్టాలని అన్నారు. ఈ మొక్కలు గొల్లపల్లి మండలం అబ్బాపూర్ నర్సరీలో అందుబాటు ఉన్నాయని అన్నారు. మొక్కలను నాటిన నాలుగు సంవత్సరాల నుండి 80 సంవత్సరాల వరకు నిరంతర ఆదాయం వస్తుందని అన్నారు. మొక్కలు నాటిన నాలుగు సంవత్సరాల వరకు అంతర పంటలు వేసుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారి శ్యాం, ఎఈవోలు సంధ్య, శ్రావణ్, రెత్కుతులు ఉన్నారు.

# సనాతన ధర్మాన్ని పరిరక్షించాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

సనాతన హిందూ ధర్మాన్ని పరిరక్షించడంలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని సనాతన ధర్మ ప్రచార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మంథని శ్రీనివాస్ అన్నారు. ఈనెల 23న మంథని కేంద్రంలో 5వేల మందితో భగవద్గీతా పారాయణం నిర్వహణలో భాగంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, భగవద్గీతను నిత్యం చదవడం వల్ల వ్యక్తి జీవనవిధానంలో మంచి మార్పు జరుగుతుందన్నారు. భగవద్గీత గొప్ప తనాన్ని గ్రహించిన అనేకమంది విదేశీయులు శ్రీక్రిష్ణతత్వాన్ని



గ్రహిస్తున్నట్లు వివరించారు. 9నెలల అంతరిక్ష్య యాత్ర అనంతరం భూమికి చేరుకున్న సునితా విలియం తనవెంట వినాయకుడి ప్రతిమతో పాటు భగవద్గీతను తీసుకెళ్ళినట్లు పేర్కొనడం మామూలు విషయం కాదన్నారు. ప్రతీ హిందువు తన జీవితంలో భగవద్గీతను చదవడంతో పాటు, తమతమ పిల్లలకు భగవద్గీత శ్లోకాలను నేర్పించాలన్నారు. అదేవిధంగా మంథనిలో తలపెట్టిన మహా భగవద్గీత పారాయణంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ పారాయణ కార్యక్రమంలో సాధు సంతులు, ప్రవచనకారులు, హిందూధర్మ ప్రచార స్వామీజీ లు పాల్గొననున్నట్లు శ్రీనివాస్ తెలిపారు. అనంతరం భగవద్గీత కార్యక్రమ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో సనాతన ధర్మప్రచార సమితి ప్రతినిధులు పుప్పాల విక్రమసింహారావు, క్రిష్ణమూర్తి, బండారి సురేష్ కుమార్, కొండమనేని అశోక్, ఆవుల రాజేష్, మంథని క్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## యువత భగత్ సింగ్ ను ఆదర్శంగా తీసుకోవాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

బ్రిటిష్ సామ్రాజ్యానికి గడగడలాడించిన గొప్ప విప్లవ నేత సర్దార్ భగత్ సింగ్ జీవితాన్ని నేటి తరం యువత ఆదర్శంగా తీసుకోవాలని అఖిలభారత యువజన సమాఖ్య (AIYF) పెద్దపెల్లి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆరేపల్లి మానస్, మార్కపురి సూర్య అన్నారు. గురువారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో భగత్ సింగ్ 94వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడుతూ దేశ




స్వాతంత్రానికి తన జీవితాన్ని త్యాగం చేశారని గుర్తు చేశారు. స్వాతంత్ర సంగ్రామంలో ఉరితాడును ముద్దాడిన యోధుడు భగత్ సింగ్ అని అతని జీవితం ఎంతోమంది యువకులకు ఆదర్శమని అన్నారు. ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న మతతత్వ రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఆయన వర్ధంతి జయంతి వేడుకలను ప్రభుత్వం లాంఛనంగా నిర్వహించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అనంతరం అఖిలభారత యువజన సమైక్య పెద్దపెల జిల్లా సమితి ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. మాచర్ల అంజి, తాళ్లపల్లి సురేందర్ , చంద్రగిరి ఉదయ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు

## రాజీవ్ యువ వికాసం నిరుద్యోగులకు వరం...

### అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలి....

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించడం లక్ష్యంగా ప్రవేశపెట్టిన రాజు యువ వికాసం నిరుద్యోగులకు వరమని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవా లని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొంకూరి అవినాష్ పిలుపునిచ్చారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సబ్సిడీపై రుణాలు అందించేందుకు యువ వికాసం పథకం అమలు చేస్తున్నామని తెలిపారు. పథకం అమలు పట్ల పెద్దపల్లి బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద సంబరాలు చేసుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు చిత్ర పటాలకు పాలాభిషేకం చేసి సీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రావణ్, మండల అధ్యక్షులు జడల రాజు, మాజీ కౌన్సిలర్ భూతగడ్డ సంపత్, బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరంగి రాజు, ఎన్ఎస్ యుఐ జిల్లా ఉపాధ్యక్షులు పెనుగొండ ప్రణయ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బొంకూరి పవన్ కుమార్, మండల ఉపాధ్యక్షులు రాకేష్, మహేందర్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య పనులు పరిశీలన....

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలం లోని పాలితం గ్రామంలో ఎం పివో ఫాయాజ్ అలీ శుక్రవారం పారిశుధ్య పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి శక్రవారం డ్రై డే పాటించెలా ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలన్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్ బాబు ఉన్నారు.

## పట్టణంలో అక్రమ వ్యాపారాలపై రౌండ్ టేబుల్ సమావేశం..

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లిలో అక్రమంగా వ్యాపారాలు చేస్తున్న ఇతర రాష్ట్రాలకు చెందిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకునేలా కార్యాచరణ కోసం పెద్దపల్లి పట్టణంలోని అమర్ చంద్ కళ్యాణ మండపంలో శుక్రవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. బొంకూరి.సురేందర్ సన్ని అధ్యక్షతన నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ రంగాల కార్మికులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కుల, ప్రజా సంఘాల నాయకులు పాల్గొని పలు తీర్మానాలు చేశారు. పెద్దపల్లిలో వ్యాపారాలు నిర్వహించే ఇతర రాష్ట్రాల వారు స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, ప్రతి వస్తువు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అమ్మకం చేయాలని తీర్మానించారు. ప్రతి కొనుగోలుపై తప్పకుండా జీఎస్టీ బిల్లును ఇవ్వాలన్నారు. ఎప్రిల్ 13న మరో సారి రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో శిలారపు పర్వతాలు, కావేటి రాజ గోపాల్, మంద భాస్కర్ యాదవ్, గద్దల వినయ్ కుమార్, బొడ్డుపల్లి రామ్మూర్తి, కల్లెపల్లి రవి, కొండ సుధాకర్, సయ్యద్, జమీల్, నరసింహ, బొడ్డుపల్లి రమేష్, సందీపం సుదర్శన్, తబ్రెజ్, తాళ్ళపెల్లి అంజయ్య, అరేపల్లి మానస్ కుమార్, చంద్రగిరి ఉదయ్, మాచర్ల రమేష్ , బొంకూరి హెవన్ కుమార్, కళ్ళేపల్లి విజయ్, కల్లెపల్లి సతీశ్, అలువాల రాజేందర్, వడ్లూరి నాగరాజు, పెండ్యాల సురేందర్, తూముల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## కారుణ్య నియామకాల పట్ల హర్షం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

పెద్దపల్లి జిల్లా ప్రజా పరిషత్ లో దీర్ఘకాలిక పెండింగ్ లో ఉన్న 12 మంది అభ్యర్థుల కు కారుణ్య నియామక ప్రతాలు ( జూనియరు సహాయకులు ) అందజేసినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వనికి, పెద్దపల్లి జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ ,ముఖ్య కార్యనిర్వహణ అధికారి ,జిల్లా ప్రజా పరిషత్ పెద్దపల్లి, తెలంగాణ పంచాయతి రాజ్ మినిస్ట్రిరియాల్ ఉద్యోగుల పక్షాన, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు శ్రీ రంగు రవి,జనరల్ సెక్రెటరీ కె మనోహర్ రెడ్డి ఒక ప్రకటనలో వర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## పదో తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థిని విద్యార్థులకు ఆల్ ది బెస్ట్

**సూర్య యైటింక్లైన్ కాలనీ**



ఆత్మ విశ్వాసం, పట్టుదల, నిరంతర శ్రమ మనల్ని విజయ తీరాలకు చేర్చే ఆయుధాలు ప్రతి ఒక్కరి జీవితంలో పదో తరగతి పరీక్షలు అత్యంత కీలకం అలా అని ఒత్తిడికి గురి కావొద్దు సమయాన్ని సద్వినియోగం చేసుకుని ప్రశ్నలను సమగ్రంగా అర్థం చేసుకుని ప్రశాంతంగా, ధైర్యంగా రాయండి అత్యుత్తమ ఫలితాలు సాధించి రాబోయే రోజుల్లో మీ ప్రతిభతో తెలంగాణకు మంచి పేరు తీసుకు రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను పదో తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థిని, విద్యార్థులకు ఆల్ ది బెస్ట్.

## మంద కృష్ణ మాదిగ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ చట్టం

### - ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అంబాల రాజేందర్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఉద్యమాల పోరాట ఫలితం, అమరుల త్యాగఫలమే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టం అమలు అని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అంబాల రాజేందర్ అన్నారు. శుక్రవారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో అంబాల రాజేందర్ ఆధ్వర్యంలో అంబెద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, మందకృష్ణ మాదిగ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయనతోపాటు పలువురు నాయకులు మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లు తెలంగాణ అసెంబ్లీ లో ఏకగ్రీవంగా ఆమోదం పొందడం అంటే ముప్పై సంవత్సరాల కాలంగా సామాజిక ఉద్యమ నేత మందకృష్ణ మాదిగ శ్రమ ఫలితం, మాదిగ అమరుల త్యాగ ఫలితమే అని గుర్తు చేస్తున్నాం.సామాజిక న్యాయమైన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధన కోసం మందకృష్ణ మాదిగ ముప్పై ఏండ్లుగా అనేక పోరాటాలు చేశారని, అడ్డంకులు, నిర్బంధాలు, నిందలు అరెస్టులు,జైళ్ళు చివరకు ఉద్యమం లో ప్రాణత్యాగాలు కూడా జరిగి చివరకు లక్ష్యాన్ని సాధించడం జరిగిందన్నారు. మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ విభాగాల ఆధ్వర్యంలో మాదిగ అమరుల త్యాగ ఫలం గా వారి త్యాగాలను తలుచుకొని ఉద్యమ నేత మందకృష్ణ మాదిగ శ్రమఫలం గా ఆయన చిత్ర పటానికి పాలాభిషేకం చేయడం చేసామన్నారు.ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అంబాల రాజేందర్, మాజీ జడ్పీటీసీ లు వంగళ తిరుపతి రెడ్డి, గంట రాములు యాదవ్, అక్కపాక తిరుపతి, మాజీ సర్పంచ్ లు తులా మనోహరావు, బండ రవీందర్ రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ రాజమల్లు, నాయకులు తూండ్ల రాజయ్య, అల్లం దేవేందర్, సుధాటి కరుణాకర్ రావు, బర్ల తిరుపతి, దంతనపెల్లి స్వామి,దంతనపెల్లి ధర్మయ్య, మంతేన రామస్వామి, చలిగంటి స్వరూప, బొటుకు రవీందర్, ఆర్ శ్రీనివాస్, పాల రాజేశం, పాలశంకర్, తూండ్ల రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ ఓ సి మంజూరు చేయించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

**సూర్య మంథని**



తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల మరియు శాసన సభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని మండలంలోని గుంజపడుగు గ్రామానికి చెందిన అవిడపు రాజేశం కు రూ 50,000 ఎల్ ఓ సి ఇప్పించారు. మంథని మండలంలోని గుంజపడుగు గ్రామానికి చెందిన అవిడపు రాజేశం వైద్య ఖర్చులకు కు సంబంధించి నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స కోసం 50వేల రూపాయలు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి తెలుపగా వెంటనే వైద్య ఖర్చుల నిమిత్తం సీఎంఆర్ఎఫ్ ద్వారా ఎల్ఓసి మంజూరు చేయించి బాధితులకు మంత్రి వ్యక్తిగత ఆసుపత్రి సహాయకులు హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 50వేల చెక్కును అందజేశారు.

# కొత్త ఓటరు నమోదు చేసుకోవాలి

## - అదనపు కలెక్టర్లు లక్ష్మి కిరణ్, ప్రఫుల్ దేశాయి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు కొత్త ఓటర్ నమోదు చేసుకోవాలని అదనపు కలెక్టర్లు లక్ష్మి కిరణ్ ప్రఫుల్ దేశాయి తెలిపారు. అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన ఓటర్ నమోదు కార్యక్రమం గురించి నియోజకవర్గానికి చెందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం సమావేశాన్ని అదనపు కలెక్టర్లు లక్ష్మి కిరణ్, ప్రఫుల్ దేశాయిలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కొత్త ఓటర్ నమోదు కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందని, 18 సంవత్సరాలు నిండిన వారు తప్పని సరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని, కొత్తగా ఓటరు నమోదు చేసుకొనువారు, తప్పుల సవరణ చేసుకొనేవారు, డబుల్ ఓటర్ నమోదు సవరణ చేసుకొనేవారు, స్థల మార్పిడి చేసుకొనువారు, చనిపోయిన వారి ఓటు తొలగింపుకు సంబంధించి ఫామ్-6, ఫామ్-7, ఫామ్-8 ఫారాలు ఉపయోగించాల్సి ఉంటుందని, ఆన్‌లైన్ ద్వార నమోదు చేసుకోవచ్చునని వారు తెలిపారు. ప్రతి ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో వెంకటేశ్వర్లు, కరీంనగర్ ఆర్డిఓ కే.మహేశ్వర్, ఏవో సుధాకర్ కాంగ్రెస్ పార్టీ ప్రతి నిధి సిరాజ్ హుస్సేన్, బిఆర్ ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్, బిజెపి పార్టీ ప్రతినిధి నాంపల్లి శ్రీనివాస్, సిపిఐ పార్టీ ప్రతినిధి మిల్కూరి వాసుదేవ రెడ్డి, తెలుగు దేశం పార్టీ ప్రతినిధి కల్యాడపు ఆగయ్య, బి ఎస్ పి పార్టీ ప్రతినిధి సిరిసిల్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# రెనే హాస్పిటల్‌లో డా. రీతూ రావు చర్మ, కాస్మొటిక్ వైద్య సేవలు ప్రారంభం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ పట్టణంలో గల రెనే హాస్పిటల్లో హైదరాబాద్‌కి చెందిన డా. రీతూ రావు చర్మ, కాస్మొటిక్ వైద్య సేవల విభాగాన్ని సీనియర్ ఇన్ఫర్టిలిటీ వైద్యురాలు, రెనే హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా.బంగారి రజనీ ప్రియదర్శిని ప్రారంభించారు. ఈ సందర్భంగా డా.బంగారి రజనీ ప్రియదర్శిని మాట్లాడుతూ నేడు చాలా మంది ఎదుర్కొంటున్న కాస్మొటిక్, చర్మ సమస్యలకు హైదరాబాద్‌కి వెళ్ళాల్సి వస్తుంది. ఎక్కువ ఖర్చుతో కూడుకున్న ఈ వైద్యాన్ని అందరికీ అందుబాటు లోకి తక్కువ ఖర్చులో అందించే విధంగా సామాన్యునికి కూడా అసమాన వైద్యం అన్న రెనే హాస్పిటల్ ఉద్దేశ్యంలో భాగంగా హైదరాబాద్‌కి చెందిన డా.రీతూ రావు వైద్య సేవలు ఈ మన హాస్పిటల్లో ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ సదవకాశాన్ని ఉమ్మడి తెలంగాణా ప్రజలందరూ వినియోగించుకోవాలని అన్నారు. కాస్మోడర్మటాలజిస్ట్ డా.రీతూ రావు మాట్లాడుతూ నేడు ఎంతో మంది చిన్న వయసులోనే కాస్మొటిక్ సమస్యలు అంటే జుట్టు రాలిపోవడం, బట్టతల రావడం, పలు రకాల చర్మ సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారని వారు హైదరాబాద్ లాంటి పట్టణాలకు వచ్చి వైద్యం చేయించుకునే సమయం, స్తోమత లేని కారణంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాకి చెందిన ఆడబిడ్డగా తను ఇక్కడి ప్రజలకు కాస్మొటిక్ వైద్య సేవలు అందించాలి అన్న సంకల్పంతో ప్రతి నెల నాల్గవ శుక్రవారం స్థానిక రెనే హాస్పిటల్‌లో అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ఫాగ్సీ అధ్యక్షురాలు, సీనియర్ స్త్రీల వైద్య నిపుణురాలు డా.స్వీతీ అనూప్ రావు , ఇండియన్ మెడికల్ అసోసియేషన్ స్టేట్ కౌన్సిల్ మెంబర్, సీనియర్ జనరల్ సర్జన్ డా.అనూప్ రావు, తెలంగాణా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు డా.బి. ఎన్.రావు, రెనే హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా.రవీంద్రా చారి, గుండె వైద్య నిపుణులు డా.దినకర్, సీనియర్ ఫిజీషియన్ డా.నిఖిల్ లక్ష్మణ్, డీన్ డా. మునీష్, డా.కృష్ణా రెడ్డి, డా. లతీశ్ రెడ్డి, జనరల్ మేనేజర్ పవన్ ప్రసాద్, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



# గుమ్లాపూర్ ప్రభుత్వ పాఠశాలకు వంట సామాగ్రి అందించిన తహసీల్దార్

**సూర్య, చొప్పదండి**



కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశాల మేరకు మండలంలోని గుమ్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మధ్యాహ్న భోజనానికి సంబంధించిన వంట సామాగ్రిని చొప్పదండి తహసీల్దార్ నవీన్ కుమార్ శుక్రవారం అందచేశారు. ఇటీవల కలెక్టర్ గుమ్లాపూర్ పాఠశాలను సందర్శించిన సందర్భంగా వంట సామాగ్రి పాడైపోయిందని పాఠశాల యాజమాన్య కమిటీ కలెక్టరు దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన కలెక్టర్ చొప్పదండి తహసిల్దార్ ను అవసరమైన సామాగ్రి అందించాలని సూచించారు. ఆయన స్వంతంగా ఇరవై వేల రూపాయల విలువైన మధ్యాహ్న భోజన వంట సామాగ్రిని పాఠశాలకు అందచేశారు. కార్యక్రమంలో చొప్పదండి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, వైస్ చైర్మన్ మునిగల రాజేందర్, ఆకుల సతీష్, పెరుమండ్ల శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు నగదు, బియ్యం పంపిణి

**సూర్య, జమ్మికుంట రూరల్**




జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామంలో పీఎంకే ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మృతుల కుటుంబాలకు నగదు, బియ్యం పంపిణి చేశారు. కోరపల్లి గ్రామానికి చెందిన వడ్లకొండ పరశురాములు గౌడ్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా పిఎంకె ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పల్లె ప్రభాకర్ గౌడ్ ఆదేశాల మేరకు నిర్వాహకులు మృతుడి కుటుంబానికి రూ.5000 నగదుతో పాటు 50 కిలోల బియ్యాన్ని పంపిణి చేశారు. అదే విధంగా గ్రామానికి చెందిన గుండారపు ధనలక్ష్మి గత కొద్ది రోజుల క్రితం మృతి చెందగా వారి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని పంపిణి చేశారు. ఈ సందర్భంగా పిఎంకె ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో నిరుపేద కుటుంబాలకు ఆర్థికంగా అండగా ఉంటానని భరోసా కల్పించారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు పల్లె రవి గౌడ్, గండి రంజీత్ కుమార్ గౌడ్, గిరవేన రాజయ్య యాదవ్, బిక్షపతి యాదవ్, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# బిసి సంఘం ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తాం

## - బిసి సంఘం జిల్లా నాయకులు

**సూర్య తిమ్మాపూర్ /కరీంనగర్ ప్రతినిధి**



తిమ్మాపూర్ మండల కేంద్రం ఆర్టిసి బస్టాండ్ ముందర గత రెండేళ్ల క్రితం నెలకొల్పిన మహనీయుల విగ్రహాల ముసుగులను వెంటనే తొలగించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేసి ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొచ్చేలా కార్యక్రమం నిర్వహిస్తామని బిసి సంక్షేమ సంఘ నాయకులు పేర్కొన్నారు. పొలిటికల్ జే ఏ సి ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు శుక్రవారం నాటికి 12 వ రోజుకు చేరుకున్నట్లు జే ఏ సి కన్వీనర్‌లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా దీక్ష శిబిరానికి హాజరైన బిసి సంఘం నాయకులు సంఘీభావం ప్రకటించి, విగ్రహల ముసుగులు తొలగించే పోరాటానికి మద్దతు తెలిపారు. త్వరలో రాష్ట్ర అధ్యక్షులను కూడా దీక్ష శిబిరానికి రప్పిస్తామని పేర్కొన్నారు. మండల ఎంపీటీసిల ఫోరమ్ ఆధ్వర్యంలో ఒక్కరోజు రిలే దీక్షల్లో పాల్గొంటామని మాజీ ఎంపీటీసిలు కవ్వంపల్లి పద్మ, కనకం కొమురయ్య తెలిపారు. మాజీ సర్పంచ్ మీసాల అంజయ్య, బిసి సంఘం జిల్లా నాయకులు మాచర్ల అంజయ్య, నేదునూరి గంగరాజం, మాజీ ఉపసర్పంచ్ అడిచర్ల సత్యనారాయణ, మాడిశెట్టి శివ, కరీంనగర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మహమ్మద్ అక్బర్‌లు దీక్షలకు సంఘీభావం ప్రకటించగా, జేఏసి సభ్యులు సుగుర్తి జగదీశ్వరాచారి, మాతంగి శంకర్, దుండ్ర రాజయ్య, మాతంగి లక్ష్మణ్, కనకం రాములు, పార్నంది జలపతి, ఎంఆర్పిఎస్ మండ అధ్యక్షులు అలువాల సంపత్, కోయడ మురళి, జేజేల సంపత్, ఉప్పులేటి ఆంజనేయులు, కామెర వెంకటేష్, అవునూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భాధిత కుటుంబానికి కేంద్ర మంత్రి పరామర్శ

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**

తిమ్మాపూర్ మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి కిన్నెర అనిల్ తండ్రి మల్లయ్య గత రెండు రోజుల క్రితం మానకొండూర్ రహదారిపై జరిగిన ప్రమాదంలో మృతి చెందారు. పి ఏ ద్వారా సమాచారం తెలుసుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫోన్ ద్వారా కిన్నెర అనిల్ కుటుంబాన్ని పరామర్శించినట్లు మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి శుక్రవారం తెలిపారు.

# గంగాధర నూతన ఎస్సైగా వంశీ కృష్ణ

**సూర్య గంగాధర**



గంగాధర మండలం నూతన ఎస్సై జి.వంశీ కృష్ణ శుక్రవారం భాద్యతలు స్వీకరించారు. 2014 బ్యాచ్‌కు చెందిన ఈయన ఇంతకు ముందు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్‌గా కరీంనగర్‌లోని సిఎస్బిలో పని చేశారు. ప్రధానంగా మాదకద్రవ్యాల నియంత్రణపై ద్రుష్టి పెట్టనున్నట్లు సమాచారం. నూతన బాధ్యతలు తీసుకున్న ఎస్సైకి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు

**సూర్య, హుజురాబాద్**





రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం ప్రారంభమైన పదవ తరగతి వార్షిక పరీక్షలు హుజురాబాద్ డివిజన్‌లో ప్రశాంతంగా జరిగాయి. హుజురాబాద్ డివిజన్ లోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట మండలాల్లో మొత్తం 15 పదవ తరగతి పరీక్ష కేంద్రాలు ఉండగా 2358 మంది పిల్లలు పరీక్ష రాయాల్సి ఉండగా మొదటి రోజు 2353 మంది పరీక్షలు రాశారని విద్యాశాఖ అధికారులు తెలిపారు. హుజురాబాద్ మండలంలో 10వ తంగతి వార్షిక పరీక్షలు వ్రాసే విద్యార్థుల కోసం నాలుగు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. హుజురాబాద్ పట్టణంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ సెకండరీ బాలికల పాఠశాల, జిల్లా పరిషత్ సెకండరీ బాలుర పాఠశాలతో పాటు చెల్పూర్‌లోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలు పరీక్ష కేంద్రాలుగా ఏర్పాటు చేశారు. 815 మంది రెగ్యులర్ విద్యార్థులకుగాను ఇద్దరు విద్యార్థులు గైర్హాజర్ అయ్యారని, నలుగురు ప్రైవేటు విద్యార్థులకు ఒక విద్యార్థి పరీక్షకు గైర్హాజరైనట్లు హుజురాబాద్ ఎంఈఓ భూపతి శ్రీనివాస్ తెలిపారు. పరీక్షల నిర్వహణ సక్రమంగా జరగడం కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రతి సెంటర్‌లో సిట్టింగ్ స్క్వాడ్‌ను ప్రభుత్వం నియమించిందని అన్నారు. దీనికి తోడు పోలీస్ శాఖ ప్రతి సెంటర్ వద్ద పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసి పరీక్షలు సక్రమంగా జరిగే విధంగా చూశారు.

# ప్రీమియరు లీగ్ సీజన్-7 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**సూర్య గంగాధర**



గంగాధర మండలంలోని ఉప్పరమల్యాల గ్రామంలో ఉప్పరమల్యాల ప్రీమియరు లీగ్ సీజన్-7 క్రికెట్ టోర్నమెంట్ ఈ రోజు అట్టహాసంగా ప్రారంభించడం జరిగింది. ఈ టోర్నమెంట్‌కు ఉప్పరమల్యాల MRPS గ్రామ శాఖ అధ్యక్షులు సముద్రల శివరామకృష్ణ Prize money sposors చేయడం జరిగింది. ఈ క్రికెట్ టోర్నమెంట్‌కు ముక్య అతిథిగా గంగాధర మండల మాజీ MPP కర్ర బాపురెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ టోర్నమెంట్‌కి ఆర్గనైజేర్లుగా MD బాబుమీయ, లంకదాసరి మహేష్, దోమకొండ శ్రీకాంత్, బందరకంటి మధు, మానల అంజి, మానల తిరుమలు, సముద్రల అజయ్ పాల్గొనడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పెద్ద ఎత్తున క్రీడాకారులు, గ్రామ ప్రజలు, యువకులు పాల్గొనడం జరిగింది.

# చొప్పదండి ఎస్ ఐగా సురేందర్ బాధ్యతల స్వీకరణ

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా మామిడాల సురేందర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. సురేందర్ గతంలో రామడుగు, చిగురుమామిడి మండలాల్లో ఎస్ఐగా పని చేయగా ప్రస్తుతం కరీంనగర్ ట్రాఫిక్ ఎస్ ఐ చేసి చొప్పదండి ఎస్ఐగా బదిలీపై వచ్చారు. కాగా ఇక్కడ ఎస్ఐగా పని చేసిన అనూష కరీంనగర్ కమిషనరేట్‌కు బదిలీ అయ్యారు. నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన సురేందర్ మాట్లాడుతూ సీపీ ఆదేశాల మేరకు శాంతి భద్రతల నిర్వహణలో కఠినంగా వ్యవహరిస్తామని, ఫ్రెండ్లీ పోలిసింగ్ నిర్వహిస్తామని తెలిపారు.

# గంగాధరలో భారీగా వర్షం

## - అకాల వర్షం అన్నదాతకు నష్టం
## - ముందుగా వేసిన పంటలకు తీవ్ర నష్టమే
## - ఆవేదనలో రైతన్నలు



**సూర్య గంగాధర 02**

ఆరుగాలం శ్రమించి సాగునీటి కోసం సమస్యలతో ఇబ్బందులు పడుతూ ఉన్న తరుణంలో ఒక్కసారిగా భారీగా అకాల వర్షం కురువడం అన్నదాతలకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తుంది. ఓవైపు వరికి తెగులుతూ సతమతమవుతూ అధికత పెట్టుబడులు పెట్టి తెగులు నివారణ మందులు పిచికారి చేసి పంటలను కాపాడుకునే తరుణంలో అనుకోని వర్షంతో అన్నదాతలకు మనోవేదన గురిచేస్తుంది. రైతులు దుక్కి దున్నడం, విత్తనాలు కొనుగోలు చేయడం, మొదలుకొని నాటువేయడం, కలుపు తీయడంతో పాటు తెగులు నివారణ మందులు కలుపుకొని ఎకరాకు దాదాపు 20వేలపై బడి పెట్టుబడులు పెట్టి ఉన్నారు. యాసంగి పంట లాభదాయమని భావించి అహర్నిశలు శ్రమిస్తే వరణుని అగ్రహానికి గురికాక తప్పడం లేదు. వరదకాలువ, నారాయణపూర్ బ్యాలెన్సుడ్ రిజర్వయర్ సమీప రైతులు ఎక్కువగా వరి పంట ఎక్కువ మొత్తం లో సాగు చేస్తున్నారు. వరి చిరు పొట్టదశ లో ఉండడం, మరికొంత మంది రైతుల పంటలు 15 నుండి 20 రోజుల్లో కోతకు వచ్చే అవకాశం ఉన్నందున ఈ అకాల వర్షాలు రైతులకు తీవ్ర నష్టాలు కలిగిస్తుందని రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కాగా ఇలాంటి వర్షాలు మున్ముందు ఎలాంటి నష్టాలు తెస్తాయో అని రైతులు తీవ్ర దిగ్భంతి చెందుతున్నారు. ఇలాంటి సమయం లో ప్రభుత్వం రైతులకు భరోసా కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజలు భాగస్వామ్యం కావాలి

## - జాగ్రత్త తోనే "సురక్షిత ప్రయాణం" జిల్లా ఎస్పీ అశోక్ కుమార్
## - రోడ్డు ప్రమాదాల బ్లాక్ స్పాట్స్ సందర్శన

**సూర్య జగిత్యాల:**

జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించే ఉద్దేశ్యంతో "సురక్షిత ప్రయాణం" అనే ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ అన్నారు. ఇందులో బాగంగా రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగు ప్రదేశాలు( బ్లాక్ స్పాట్స్) ను నెషనల్ హైవే అథారిటీ అధికారులు, పోలీసు అధికారులతో కలిసి ఎస్పి సందర్శించారు. ఈ సందర్బం గా ఎస్పి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించడం వల్లే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరుగుతుంది కానీ ప్రమాదాలను పూర్తిగా నివారించాలంటే ప్రజల సహకారం అవసరం అని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలి, ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా అధిక రోడ్డు ప్రమాదాలు జరిగే 43 బ్లాక్



స్పాట్స్ ప్రాంతాలను గుర్తించడం జరిగిందని, వివిద శాఖల సమన్వయంతో ప్రమాదాలు జరగకుండా చూడాలని అధికారులకు సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని రకాల చర్యలు తీసుకోవడంతో పాటు పోలీస్ కళా బృందం ద్వారా జాతీయ రహదారి పై ఉన్న అన్ని గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, హైవేలపై జరిగే యాక్సిడెంట్ లకు సంబంధించి ఫస్ట్ రెస్పాండర్స్ గా ఉండేందుకు హైవేలపై ఉన్న పెట్రోల్ బంక్ వారికి, ధాబాలో పనిచేసే వారికి, యూత్ ,విలేజెస్, కి ఫస్ట్ ఎయిడ్ సిపిఆర్ పై అవగాహన కలిగించడం జరిగిందని, ద్విచక్ర వాహనదారులకు రోడ్డు ప్రమాదాలను వివరించడానికి హెల్మెట్ అవగాహన ర్యాలీని నిర్వహించడంతోపాటు హెల్మెట్ల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని అన్నారు. జిల్లా లో ఎక్కువగా ప్రధాన రహదారికి కలిసే రోడ్డుల వద్ద అధిక ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున జాతీయ రహదారులకు ఆనుకొని ఉన్న గ్రామాల ప్రజలకు, గ్రామీణ ప్రాంతాలలో రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల గురించి ఎక్కువగా అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సందర్భంగా ఎస్పి ప్రమాదాలు ఎక్కువగా జరుగు ప్రదేశాలను పరిశీలించి, రోడ్డు భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, మార్పుల పై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఎస్పి వెంట డిఎస్పి రఘు చంధర్, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ రఫిక్ ఖాన్, సి.ఐ లు వేణుగోపాల్ ,కృష్ణ రెడ్డి ,రవి ,ఎస్. ఐ లు సదకర్ ,నరేష్ మల్లేషం, %చీఎ ాాజు% లక్ష్మణ్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రమీల పాల్గొన్నారు.

# సందడిగా అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల అవగాహన కల్పించాలని, వాటి పట్ల ఆసక్తి కనబరిచే విధంగా ప్రోత్సాహకాలను అందించాలని తద్వారా వారు అందులో పట్టు సాధిస్తారని ప్రముఖ గ్రంధకర్త కెప్టెన్.డా.బి. మధుసుధన్ రెడ్డి, విశ్రాంత ప్రిన్సిపాల్, ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాల అన్నారు.వారు అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డితో కలిసి స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ మైదానంలో "ఫ్లిక్కర్" పేరుతో నిర్వహించిన టువంటి అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాల భగత్నగర్ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై సాంప్రదాయబద్ధంగా జ్యోతి ప్రజ్వలన చేసి చదువుల తల్లి జ్ఞానసరస్వతి మాత విగ్రహానికి పూలమాల వేసి విద్యార్థుల ఆనందోత్సవాల మధ్య ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు కళల వైభవాన్ని విశ్లేషించి చెప్పాలని తద్వారా వారికి కళల పట్ల ఆసక్తి పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల అవగాహన ఉండాలని, అందులో పాల్గొనడానికై ఎంతగానో ఆసక్తి తో ఉండాలని తెలుపుతూ వాటిపట్ల దృష్టి సారింపచేయాలని కోరారు. మన దేశచరిత్ర



విభిన్న కళలకు విశిష్ఠమైనదని గుర్తుచేస్తూ మనదేశంలో ఉన్నటువంటి కళలు సాంప్రదా యాలు మరేదేశంలో అవలంబించరని చెప్పారు. విద్యార్థులకు వార్షిక ప్రణాళికలో భాగంగా వివిధ కళా నైపుణ్య కార్యక్రమాలను దశల వారిగా నిర్వహిస్తున్నామని, ప్రోత్సాహ కాలను అందిస్తున్నామని తెలియజేశారు. విద్యార్థులకు వారాంతపు వినోద కార్యక్రమాలను సైతం నిర్వహిస్తూ వారిలో దాగిఉన్న ప్రతిభను వెలికి తీయడంలో సఫలీకృతులం అవుతున్నామని హర్షం వ్యక్తం చేసారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అల్ఫోర్స్ గత 35 సం?లుగా తెలంగాణ రాష్ట్ర విద్యారం గానికి విశిష్ట సేవలు అందిస్తు తలమానికంగా నిలుస్తు న్నారని చెప్పారు. ముఖ్యంగా విద్యార్థుల ందరు ఉత్తమం ఉత్తమంగా స్థిరపడేలా అత్యుత్తమ శిక్షణనందిస్తున్నామని చెప్పారు. ఇటీవల కాలంలో ప్రకటించిన ప్రతిష్ఠాత్మక పరీక్ష అయిన గేట్-2025లో అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాల, కళాశాలలో విద్యనభ్యసించిన యస్. హర్షిత్ రెడ్డి. ఆన్ఇండియా 60 ర్యాంకు సాధించి డం చాలా గొప్ప విషయమని తెలుపుతూ గ్రూప్ 1, 2,3 ఫలితాల్లో సైతం చాలా మంది అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో చదివిన విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించడం మా విద్య విదానానికి నిదర్శనమని తెలుపుతూ భవిష్యత్తులో సైతం అల్ఫోర్స్ అగ్రగామిగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తున్నామని తెలుపుతూ ప్రతి విద్యార్థి లక్ష్యంవైపు అడుగులు వేయాలని కోరారు.వార్షిక ప్రణాళికల్లో భాగంగా నిర్వహించిన పలు పరీక్షలలో, ప్రతిభపాటవ పోటీలలో అద్భుత ప్రదర్శన కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి గువ్వాగోరింక, మనసా తెలుసా, బుల్లెట్బండి, ఐఆమ్ పర్ఫెక్ట్ - మిస్టర్ పర్ఫెక్ట్, సాహెూ సాహెూ పలు నృత్యాలు అలరించాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతాయి

## - జిల్లా ఎస్పీ మహేష్.బి.గీతె

**సూర్య రాజన్న సిరిసిల్ల**



పోలీస్ అధికారులకు పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతాయని జిల్లా ఎస్పీ మహేష్.బి.గీతె అన్నారు. శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నుండి ఏఎస్ఐగా పదోన్నతి పొందిన బి.శ్రీనివాస్ ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. పదోన్నతి పొందిన బి. శ్రీనివాస్ ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ పదోన్నతులు పొందిన పోలీస్ సిబ్బంది రెట్టింపు ఉత్సాహంతో ప్రజలకు సేవలు అందించాలని కోరారు. పోలీసు శాఖలో క్రమశిక్షణతో, విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించే ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు,గౌరవ మర్యాదలు లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట ఎస్.ఐ శ్రీకాంత్ పాల్గొన్నారు.

# కారుణ్య నియామక పత్రాలు అందజేసిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



సిరిసిల్ల మున్సిపాలిటీలో ప్రజారోగ్య విభాగంలో పని చేసి మరణించిన వారి వారసులకు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కారుణ్య నియామక పత్రాలు అందజేశారు. ప్రజారోగ్య విభాగంలో పబ్లిక్ హెల్త్ వర్కర్ గా విధులు నిర్వర్తించిన సిరిగిరి నర్సింహులు అనే ఉద్యోగి అనారోగ్య కారణాలతో 2020 సంవత్సరంలో మరణించగా, వారి కుమారుడు సిరిగిరి రాజుకు ఉద్యోగ నియామక పత్రం అందజేశారు. అలాగే అదే విభాగంలో పబ్లిక్ హెల్త్ వర్కర్ గా విధులు నిర్వర్తించిన నగునూరి నాంపల్లి అనారోగ్య కారణాలతో 2023 సంవత్సరంలో మరణించగా అతని భార్య నగునూరి లత కు ఉద్యోగ నియామక పత్రం కలెక్టర్ అందజేశారు. గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్ లో ఉండగా, ఈరోజు నియామక పత్రాలను అందజేసినందుకు ఈ సందర్భంగా వారు జిల్లా కలెక్టర్ కు ధన్యవాదాలు తెలిపారు.

# కరీంనగర్ విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

నిరంతర సాధన తో కరీంనగర్ ప్రాంతీయ క్రీడా పాఠశాల విద్యార్థులు రాణించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.కలెక్టర్ ప్రత్యేక చొరవతో అంబేద్కర్ స్టేడియంలోని స్విమ్మింగ్ పూల్, ప్రాంతీయ క్రీడా పాఠశాలలోని స్విమ్మింగ్ పూల్ ఆధునికరించారు. క్రీడా పాఠశాలలో యోగా కేంద్రం నిర్మించారు. జిమ్నాస్టిక్స్, యోగ, అథ్లెటిక్స్, జూడో వంటి క్రీడల కోసం అవసరమైన పరికరాలను సమకూర్చారు. క్రీడాకారులకు వసతులు, సౌకర్యాలు కల్పించారు.ఆధునికరించిన తర్వాత స్విమ్మింగ్ పూల్, క్రీడా పాఠశాలను జిల్లా కలెక్టర్ శుక్రవారం సందర్శించారు. ఇక్కడ సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్విమ్మింగ్ పూల్ వద్ద ఖాళీ ప్రదేశంలో మొక్కలు నాటాలని సూచించారు. స్పోర్ట్స్ స్కూల్ వద్ద విద్యార్థుల కోసం ఎటువంటి సౌకర్యాలు అవసరం ఉన్నా సమకూర్చాలని ఆదేశించారు. యోగ, జిమ్నాస్టిక్స్, అథ్లెటిక్స్, జూడో వంటి క్రీడల కోసం అవసరమైన పరికరాలను ప్రాంతీయ క్రీడా పాఠశాలలో సమకూర్చామని, విద్యార్థులు ఈ సదుపాయాలను వినియోగించుకొని క్రీడారంగంలో మరింత రాణించాలని సూచించారు. ఈ సందర్భంగా కరీంనగర్ ప్రాంతీయ పాఠశాల విద్యార్థుల అథ్లెటిక్స్, యోగ, జూడో, జిమ్నాస్టిక్స్ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, డివైఎస్ఓ శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.



# ప్రజల సహకారంతో స్వచ్ఛ హుజురాబాద్ సాధన

## - అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్

**సూర్య, హుజురాబాద్**

ప్రభుత్వం ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం మొదలుపెట్టిన స్వచ్ఛ సర్వేక్షన్ విజయవంతం కావాలంటే ప్రజల తోడ్పాటు అవసరమని, ప్రజల సహకారంతో స్వచ్ఛ హుజురాబాద్ సాధన సాధ్యమవుతుందని అదనపు కలెక్టర్ హుజురాబాద్ మున్సిపల్ ప్రత్యేక అధికారి ప్రఫుల్ దేశాయ్ అన్నారు. శుక్రవారం హుజురాబాద్ పట్టణంలో స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగంగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తా లోని సర్కిల్ లో ఆయన మొక్కలు నాటారు. అనంతరం మున్సిపల్ కార్మికులకు చెత్త డబ్బాలు అందించారు. నూతన ట్రాక్టర్లకు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ప్రజలు, వాకర్స్, విద్యార్థులతో కలిసి పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా నుండి ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఉన్నత పాఠశాల మైదానంలో జరిగిన స్వచ్ఛ సర్వేక్షన్ సభలో ఆయన మాట్లాడుతూ... పరిశుభ్రత ఉంటేనే ప్రజల ఆరోగ్యం బాగుంటుందని, పరిశుభ్రత కోసం మున్సిపల్



సిబ్బందితో పాటు ప్రజలు సహకరించాలని కోరారు. హుజురాబాద్ చైతన్యవంతమైన ప్రాంతమని, ఆరోగ్య రక్షణలో కూడా ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని అన్నారు. హుజురాబాద్ పట్టణమును స్వచ్ఛ హుజురాబాద్ గా తీర్చిదిద్దుటకు గాను ప్రజలెవ్వరు కూడా చెత్తను రోడ్ల పై వేయకుండా పరిసరాల పరిశుభ్రతను పాటించాలని అన్నారు. స్వచ్ఛ హుజురాబాద్ సక్సెస్ కావాలంటే తప్పనిసరిగా ప్రజల సహకారం అవసరమని, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహకరించాలని అన్నారు. ప్లాస్టిక్ నిషేధానికి ప్రజల సహకారం అవసరమని అన్నారు. ప్రతి రోజు కూరగాయలను, కిరాణ సామాగ్రిని కొనుగోలు చేయుటకు బట్ట సంచులను మాత్రమే వినియోగించాలని కోరారు. ఐజిసి ప్రత్యేక అధికారి ఫణి మాట్లాడుతూ అందరి సహకారంతో హుజురాబాద్ పట్టణాన్ని పరిశుభ్రత హుజురాబాద్ గా మార్చాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ కెంసారపు సమ్మయ్య మాట్లాడుతూ ఉద్యోగులు, ప్రజల సహకారంతో ఆస్తి పన్ను వసూలు లో 100 శాతం పూర్తి చేసి రాష్ట్రంలోనే హుజురాబాద్ మున్సిపాలిటీ ప్రత్యేక స్థానం పొందిందని, పరిశుభ్రత విషయంలో కూడా ప్రజలందరి సహకారంతో స్వచ్ఛ సర్వేక్షన్ లో ఘనత సాధించాలని అన్నారు. ఈ సందర్భంగా సేవ్ ద ట్రీస్ అధ్యక్షులు సామాజిక సహాయకర్త వర్ధినేని రవీందర్ రావు, కొన్ని రాజిరెడ్డి, హాకీ క్లబ్ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, కబడ్డీ క్లబ్ అధ్యక్షులు తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, వాకర్స్ కార్యవర్గాన్ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రావుల భూపాల్ రెడ్డి, ఏఈ సాంబరాజు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు జె. శ్రీకాంత్, ఎండి. రషీద్, సానిటరీ ఇన్స్పెక్టర్ యం. కిషన్ రావు, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గోవర్ధన్, కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, వార్డు అధికారులు, సానిటరీ జవాన్లు, మెప్మా సిఎల్ఆర్పీ %d% ఆర్పి లు, పురపాలక సంఘ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# జనగామ తరలి వెళ్లిన గౌడ సంఘం నాయకులు

**సూర్య - మానకొండూర్**

జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న జనగామ జిల్లాగా నామకరణం చేయాలని గౌడ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించ తలబెట్టిన ఒకరోజు నిరాహార దీక్షకు సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం తరఫున రాష్ట్ర అధ్యక్షులు జాగిరి అంజి గౌడ్ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి గౌడ సంఘం నాయకులు తరలి వెళ్లారు. జనగామ జిల్లాలో జరిగిన ఒకరోజు నిరాహార దీక్ష కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు సంబంధించిన నాయకులు దీక్షలు కూర్చోవడం జరిగింది. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కత్తి ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ లో ప్రకటించిన హామీలో భాగంగా జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న పేరును పెట్టాలని డిమాండ్ చేయడం జరిగింది. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన గీతా కార్మికులకు పది లక్షల ఎక్స్ గ్రేషియా వెంటనే అమలు చేసి గత రెండు సంవత్సరాల నుంచి పెండింగ్లో ఉన్న ఎక్స్ గ్రేషియా విడుదల చేసి తాడిచెట్టు ప్రమాద బాధితులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. దాంతోపాటు గత ప్రభుత్వం బీసీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ నుండి అందించిన గీతా కార్మికులకు తక్షణ ఆర్థిక సహాయం కింద వచ్చే మొత్తము



గాయపడ్డ వారికి 15,000/-రూ. అదేవిధంగా మరణించేవారికి వచ్చే 25 వేల రూపాయలను కార్యక్రమాన్ని పునరుద్ధరించి గీతా కార్మికులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. గ్రామాల్లో బెల్ట్ షాపులు త్వరలో నిషేధించి గీతా కార్మికులకు న్యాయం చేయాలన్నారు. శుక్రవారం జరిగిన సమావేశంలో తీర్మానం ప్రకారం ఏప్రిల్ 2 సర్వాయి పాపన్న వర్ధంతి లోపు సర్వాయి పాపన్న జిల్లా ప్రకటించకుంటే గౌడ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో భాగంగా చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఒకరోజు దీక్ష కార్యక్రమంలో తరలి వెళ్లిన వారిలో కరీంనగర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లర్ల కొమురయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల సదానంద గౌడ్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షురాలు బత్తిని నాగమణి గౌడ్, పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి గండి మమత గౌడ్, పెద్దపల్లి జిల్లా యూత్ ఉపాధ్యక్షులు భూషణవేన అఖిలేష్ గౌడ్, జిల్లా నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు గౌడ్ జిల్లా కార్యదర్శి రావుల రాజు గౌడ్, జిల్లా నాయకులు పంజాల రవి గౌడ్, పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు రోజుకు 600 రూ. ఇవ్వాలి

## - వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి :సుంకరి సంపత్

**సూర్య - మానకొండూర్ :**

ఉపాధి హామీలో పనిచేస్తున్న కార్మికులందరికీ రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని అదేవిధంగా సంవత్సరానికి 200 రోజులు పని కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సుంకరి సంపత్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక మండల కేంద్రంలో ఉపాధి హామీ పని ప్రదేశాన్ని సందర్శించి కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా కార్మికులకు పనిముట్లు ఇవ్వడం లేదని అదే విధంగా పని ప్రదేశాలకు ట్రాన్స్పోర్ట్



సౌకర్యం కల్పించడం లేదన్నారు. ఉపాధి హామీ కూలి డబ్బులు సరిగా రావడం లేదని కార్మికులు తమ ఇబ్బందులను వెల్లబుచ్చారని తెలిపారు. వీటి పైన వెంటనే పీడీ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశాలలో టెంటు మంచినీరు ప్రథమ చికిత్స కిట్టు తప్పకుండా ఏర్పాటు చేయాలని అదేవిధంగా దూర ప్రాంతంలో పనిచేసే కార్మికులకు చట్టంలో పేర్కొన్న విధంగా ట్రాన్స్పోర్ట్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కార్మికుల పక్షాన పోరాటాలు చేస్తామన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ఉపాధి హామీ కార్మికులకు ఉపయోగపడే విధంగా లేదని దాన్ని సవరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్ ఆపరేటర్ సంఘం కార్యదర్శి గట్టు సతీష్, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు సుగుణ,అంజలి, లక్ష్మీ, కనకమ్మ, లత,అనూష తదితరులు ఉన్నారు.

# హంతకుడే సంతాప సభ పెట్టినట్టుంది మాజీ ఎమ్మెల్యే వరుస

## - మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్

**సూర్య, చొప్పదండి**



మండలంలోని మల్లన్నపల్లెలో గురువారం మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఎండిన పంట పొలాలను పరిశీలించడం చూస్తుంటే హంతకుడే సంతాప సభ పెట్టినట్టుందని మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్ విమర్శించారు. మీరు అధికారంలో ఉన్నప్పుడు పంట పొలాలు ఎండిపోతున్నాయని రైతులు మీ దగ్గరకొస్తే వడగండ్ల వానలు పడి నష్టపోయారని అనుకోండన్న మీ మాటలను ఈ నియోజకవర్గ రైతులు ఇంకా మర్చిపోలేదన్నారు. వరదకాలువకు తూములు ఏర్పాటు చేసి నాన్ కమాండ్ ఏరియాకు నీరు అందిస్తామని ఆట్టహాసంగా అప్పటి మంత్రి ఈటెల రాజేందర్ తో కలిసి శంకుస్థాపన చేసి తట్టెడు మట్టి కూడా తీయలేని నువ్వు రైతుల కోసం మాట్లాడటం నవ్వొచ్చే అంశమన్నారు. వడగళ్ల వానలతో నియోజకవర్గంలో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లిస్తామని సాక్షాత్తు అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ రామడుగులో ఇచ్చిన మాటను కూడా నిలబెట్టుకోలేదని, అప్పుడే రైతుల పట్ల నీకున్న సోయి ఏపాటిదో తెలిసిందన్నారు. కానీ మా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గెలిచిన వెంటనే వరద కాలువకు తూము పనులను గుమ్లాపూర్ గ్రామంలో భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించి నియోజకవర్గంలోని 26 వేల ఎకరాలకు సాగునీరు అందించే పనులను ప్రారంభించడంతో పాటు వేగవంతంగా పూర్తి చేయాలని నిత్యం అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు.ఏదో రైతులు, ప్రజలు నన్ను మర్చిపోయేలా ఉన్నారని కపట ప్రేమ చూపిస్తూ పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నావ్ కానీ నీ హయాంలో ఒక్క రైతును ఆదుకున్న పాపాన పోలేదని మహేష్ విమర్శించారు.

# మూఢ నమ్మకాలపై ప్రజలు చైతన్యవంతులు కావాలి

## - డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ చందు

**సూర్య, జమ్మికుంట రూరల్**




మూఢనమ్మకాలు మనిషిని మనిషి లాగా ఉండనివ్వ దని, మనిషిని మూర?ంగా మారుస్తుందని, అందుకే మూఢ నమ్మకాలపై ప్రజలు చైతన్యవంతులు కావాలని డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ చందు అన్నారు. జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామంలో గత నెల రోజుల నుండి జరుగుతున్న సంఘటనలు (యాదృచ్ఛికంగా జరుగుతున్న మరణాలు) గ్రామంలో చేతబడి, బాణామతి జరుగుతుందని, గ్రామానికి కీడు సోకిందని గ్రామ ప్రజలందరూ ఊరు విడిచి గ్రామ పొలిమేర లో ఉదయం నుండి రాత్రి వరకు ఉండడం గ్రామంలో జరుగుతున్న సంఘటనల మీద జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశానుసారం డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చందు సారథ్యంలో విలాసాగర్ గ్రామంలో గడపగడపకు చేతబడి, బాణామతి వంటి మూఢనమ్మకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చందు మాట్లాడుతూ చేతబడి, బాణామతి వంటి మూఢ నమ్మకాలను ప్రజలు ఎవరు నమ్మవద్దని, అటువంటి వాటికి దూరంగా ఉండాలని, ప్రజలు ఎవరైనా అనారోగ్యం బారిన పడితే మూఢనమ్మకాల జోలికి పోకుండా అందుబాటులో ఉన్న ప్రభుత్వ వైద్య సిబ్బందిని సంప్రదించాలని సూచించారు.

# చొప్పదండి ఎస్ ఐ గా సురేందర్ బాధ్యతల స్వీకరణ

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి పోలీస్ స్టేషన్ నూతన ఎస్ ఐ గా మామిడాల సురేందర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.సురేందర్ గతంలో రామడుగు, చిగురుమామిడి మండలాల్లో ఎస్ ఐ గా పని చేయగా ప్రస్తుతం కరీంనగర్ ట్రాఫిక్ ఎస్ ఐ చేసి చొప్పదండి ఎస్ ఐ గా బదిలీ పై వచ్చారు.కాగా ఇక్కడ ఎస్ ఐ గా పని చేసిన అనూష కరీంనగర్ కమిషనరేట్ కు బదిలీ అయ్యారు.నూతన ఎస్ ఐ గా బాధ్యతలు స్వీకరించిన సురేందర్ మాట్లాడుతూ సీపీ ఆదేశాల మేరకు శాంతి భద్రతల నిర్వహణలో కఠినంగా వ్యవహరిస్తామని, ఫ్రెండ్లీ పోలిసింగ్ నిర్వహిస్తామని తెలిపారు.

# రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఐ అభ్యర్థులు పోటీకి సిద్ధం కావాలి

**- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

గ్రామీణ ప్రాంతాలలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం కమ్యూనిస్టు పార్టీ శ్రేణులు నిర్మాణాత్మక పాత్ర పోషించి,రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఐ అభ్యర్థులు పోటీచేయడానికి సిద్ధం కావాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు,మాజీ శాసనసభ్యులు చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు.శుక్రవారం కరీంనగర్ లోని బద్దం ఎల్లారెడ్డి భవన్ లో సీపీఐ కరీంనగర్ జిల్లా కార్యవర్గ,కౌన్సిల్ సమావేశం కార్యవర్గ సభ్యులు బత్తుల బాబు అధ్యక్షతన జరిగినది.సమవేశమునకు ముఖ్య అతిథి గా చాడ వెంకటరెడ్డి హాజరై మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో భారత కమ్యూనిస్టు పార్టీకి గణనీయమైన చరిత్ర ఉందని,గత అనేక పర్యాయాలు ప్రజా ప్రతినిధులు ఉండి నిత్యం ప్రజల సమస్యల పరిష్కారం కోసం పనిచేసారని,నేటికీ అనేక




గ్రామాల్లో తాజా మాజీ సర్పంచ్ లు,ఎంపిటీసీ లు ,ఉప సర్పంచ్ లు,వార్డు సభ్యులు ఉన్నారని,అదే ఒరవడిని కొనసాగించడానికి సీపీఐ శ్రేణులు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించే దిశగా ముందుకు సాగాలని,అందుకు నాయకులు గ్రామాల్లో ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండాలని,వారి సమస్యల పరిష్కారం కోసం అధికారుల దృష్టి తీసుకెళ్ళాలని పరిష్కారం కానీ యెడల ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఇటీవల కాలంలో జరిగిన జాతీయ,రాష్ట్ర పార్టీలు సమావేశాలు నిర్వహించి మహాసభల కార్యక్రమాల నిర్వహణ కోసం నిర్ణయించిందని,గ్రామ స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు అన్ని శాఖల మహాసభలు జరిపాలని, రానున్న ఏప్రిల్ లో శాఖలు, మే నెలలో మండల మహాసభలు జరపాలని నిర్ణయించిందని దానికనుగుణంగా జిల్లా పార్టీ నాయకత్వం అందుకు సిద్ధం కావాలని వెంకటరెడ్డి పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు పొనగంటి కేదారి, కొయ్యడ సృజన్ కుమార్,అందె స్వామి,బోయిని అశోక్,గూడెం లక్ష్మి ,టేకుమల్ల సమ్మయ్య,కసిరెడ్డి సురేందర్ రెడ్డి,బత్తుల బాబు తో పాటు జిల్లా కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు

**సూర్య, ఇల్లందకుంట**

మండల కేంద్రంలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో కొనసాగాయని, నేటి నుండి ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు ఏప్రిల్ 2 వరకు కొనసాగుతాయని, ఇల్లందకుంట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన రెండు పరీక్షా కేంద్రాలలో విద్యార్థులు 100% హాజరుతో పరీక్షను రాశారని (జడ్.పి.హెచ్.ఎస్ పరీక్షా కేంద్రంలో 123/123, తెలంగాణ స్టేట్ టేకుర్తి మోడల్ స్కూల్లో 57/57) మండల విద్యాధికారి కే.రాములు ప్రకటన ద్వారా తెలియజేశారు. మొదటిరోజు పరీక్షలో ఈ రెండు కేంద్రాలలో ఎలాంటి సంఘటనలు జరుగలేదని ఎంఈఓ తెలిపారు.

## మొదటి రోజు ప్రశాంతంగా మొదలైన పదవ తరగతి పరీక్షలు

**సూర్య, జమ్మికుంట రూరల్**



శుక్రవారం నుండి పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభమయ్యాయి. జమ్మికుంట పట్టణంలో పదవ తరగతి పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా జరిగాయి. ఉదయం 9.30 గంటల నుండి 12.30 గంటల వరకు పరీక్షలు కాగా 9 గంటలకు విద్యార్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించారు. జమ్మికుంట పట్టణంలో ఐదు పరీక్ష కేంద్రాలు, వావిలాలలో ఒక పరీక్షా కేంద్రం ఏర్పాటు చేశారు. పరీక్షకు 1048 మంది విద్యార్థులకు 63 మంది ఇన్విజిలేటర్లను ఏర్పాటు చేసినట్లు మండల విద్యాధికారి హేమలత తెలిపారు. పోలీసులు పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు.

## కేటీఆర్ సమావేశం విజయవంతం చేయాలి

**సూర్య గంగాధర**

ఈ నెల 23న బిఆరెస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ కరీంనగర్ లోని వి కన్వెన్షన్ గార్డెన్ లో నిర్వహించే సమావేశం విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ కోరారు. బిఆరెస్ పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశనికి గంగాధర మండలంలోని నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బూరుగుపల్లి లోని తన నివాసంలో కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండల బిఆరెస్ పార్టీ మండల అధ్యక్షులు మేచినేని నవీన్ రావు కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామలో నుంచి టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.




## జమిలి ఎన్నికలతో ఎన్నికల నిర్వహణలో సమూల మార్పులు

**- బిజెపి జిల్లా కార్యదర్శి నరసింహా రాజు**

**సూర్య, వీణవంక**



వన్ నేషన్, వన్ ఎలక్షన్ (జమిలి ఎన్నికల) తో ఎన్ని కల నిర్వహణలో సమూల మార్పులు వస్తాయని, లోక్ సభ, అసెంబ్లీలకు కలిపి దేశం మొత్తం ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే భారీగా ప్రభుత్వ ధన, వృధా ఖర్చులు తగ్గుతాయని బిజెపి జిల్లా కార్యదర్శి నరసింహా రాజు అన్నారు. వన్ నేషన్, వన్ ఎలక్షన్ వర్క్ షాప్ కార్యక్రమం వీణవంక బిజెపి మండల అధ్యక్షుడు బత్తిని నరేష్ గౌడ్, ప్రోగ్రాం కన్వీనర్ ముత్యాల రవీందర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికలు ఒకేసారి నిర్వహిస్తే సమయం, ఆదాతో పాటు రెండుసార్లు ఎన్నికలు జరగకుండా వారంతా పరిపాలనపై దృష్టి పెట్టడానికి అవకాశం ఉంటుందని అన్నారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలకు తరుచూ ఎన్నికల కోడ్ అడ్డంగా మారడం కూడా తగ్గుతుందన్నారు. ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల ఓటర్ల పోలింగ్ శాతం కూడా గణనీయంగా పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు రామిడి ఆదిరెడ్డి, పెద్ది మల్లారెడ్డి, ఎంగంటి శ్రీనివాస్, ప్రోగ్రాం కో కన్వీనర్ సిహెచ్ కొండల్ రెడ్డి, దాట్ల వీరస్వామి, మారం తిరుపతి రెడ్డి, పార్లపల్లి స్వామి, నాని, అజయ్, హరీష్, అప్పని కొమురయ్య, ముష్కుల రాజి రెడ్డి, రాజు కుమార్, ఉడుత కుమార్, ముత్యాల సతీష్, రమణారెడ్డి, వరికోల్ రాజు, కొండల్, కొమ్మిడి శ్రీనివాస్ రెడ్డి, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువుల పంపిణీ

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 ఏరియాలోని ఓసీపీ-2 ప్రాజెక్ట్ లో ఈపి ఆపరేటర్ గా పనిచేస్తున్న వాసాల రామాంజనేయులు ప్రవళిక ల కుమారుడు విశ్వ సేన జన్మదిన దినోత్సవాన్ని పురస్కరించుకొని బేగంపేట గ్రామంలో నివాసం ఉంటున్న మాతంగి కుమార్ కుటుంబానికి సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు అందజేయడం జరిగింది. అనంతరం సింగరేణి యువ బలగం ప్రతినిధి గండి శ్రీనివాస్ మాట్లాడుతూ మాతంగి మానస తన భర్త కుమార్ కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న తనకు అన్ని జాగ్రత్తలు ఎంతో మనో ధైర్యంతో చూసుకుంటూనే , తన చిన్న పిల్లలను కూడా ముత్తారం లోని ఒక పెట్రోల్ బంక్ లో పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటునే , గతంలో మానస వల్ల అత్తమ్మ కి కూడా లయన్స్ క్లబ్ ద్వారా కల్వచర్లలో జరిగిన కంటి వైద్య శిబిరం లో ఉచిత కంటి ఆపరేషన్ చేయించడం జరిగిందన్నారు. వీరి కుటుంబ పరిస్థితిని మేకల మారుతి యాదవ్ ద్వారా సింగరేణి యువ బలగం టీం కి చెప్పగానే స్పందించి సహాయం చేసిన వాసాల రామాంజనేయులు కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి యువ బలగం సభ్యులు బుడిగే క్రాంతి,మేకల మారుతి,గుండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## వావిలాలలో వైద్య ఆరోగ్య శిబిరం

**సూర్య, జమ్మికుంట రూరల్**

జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది గ్రామపంచాయతి కార్యాలయం వద్ద వైద్య శిబిరం ఏర్పాటు చేసి ఆరోగ్య సమస్యలు ఉన్న ప్రజలకు వైద్య పరీక్షలు చేసి చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. హెల్త్ ఎడ్యుకేటర్లు పంజాల ప్రతాప్ గౌడ్, మోహన్ రెడ్డి లు మాట్లాడుతూ వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ముఖ్యంగా వడదెబ్బ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వేసవి ఎండల తీవ్రతలకు ఉష్ణోగ్రతలు పెరగటం వల్ల ప్రజలు వడ దెబ్బకు గురయ్యే అవకాశం వుంది కాబ్బటి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వడదెబ్బ లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను క్లుప్తంగా వివరించి చెప్పారు. వడ దెబ్బ నివారణకై ప్రజలు, కూలీలు అందరూ రోజుకి 10 గ్లాసుల కన్నా ఎక్కువ నీరు త్రాగాలని, బయటికి వెళ్లి నప్పుడు గొడుగు, టోపీ, తలపాగ, తెల్లని కాటన్ దుస్తులు ధరించాలని సూచిం చారు. ఉదయం, సాయంత్రం ఎండ లేని సమయంలో పనులు చేసుకో వాలని సూచించారు. ఈ కార్యక్రమ%శీ%లో డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ చందు, ఎంపీడీఓ భీమేష్, జమ్మికుంట సర్కిల్ ఇన్స్పెక్టర్ వర%శీ %గంటి రవి, డాక్టర్ రాజేష్, డాక్టర్ హిమబిందు, డాక్టర్ కార్తీక్, డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్లు పంజాల ప్రతాప్ గౌడ్, మోహన్ రెడ్డి, హెల్త్ సూపర్ వైజర్స్ రత్న కుమారి, సదానందం, పంచాయితి కార్యదర్శి విష్ణు, ఏఎన్ఎంలు సౌందర్య, హైమావతి, మనో వికాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రొంటాల బుచ్చయ్య, ఆశా కార్యకర్తలు మంజుల, రాజమ్మ, రాజేశ్వరి, సువర్ణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## అన్న ప్రసాద వితరణ

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం మల్లారెడ్డి పల్లి గ్రామంలోని పెద్దమ్మ తల్లి దేవాలయంలో అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో ప్రతి శుక్రవారం అన్న ప్రసాద వితరణను దాతల సహకారంతో చేయుచున్నారు. ఇందులో భాగంగా ఈ శుక్రవారం 5వ వారం చిరుత రామదాసు-శాంతమ్మల జ్ఞాపకార్థం వారి కుమారుడు, కోడలు చిరుత వెంకటేశ్వర్లు-ఆదిలక్ష్మి దంపతులు, కూతుళ్లు పంజాల మౌనిక, చిరుత హిమజ, మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం కోరుకొండపల్లి గ్రామానికి చెందిన కర్రె రాజయ్య తండ్రి నర్సయ్య (సింగరేణి రిటైర్డ్ ఉద్యోగస్తులు) అన్నప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ గోనెల సమ్మన్న ముదిరాజ్ మాట్లాడుతూ ఇక్కడ స్వయంబు వెలసిన శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయంలో ప్రతి శుక్రవారం అన్న ప్రసాద వితరణ చేసి రాత్రి 8 గంటల నుండి 10 గంటల వరకు గణేష్ కళాబృందం వారిచే భజన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ ఆలయంలో ప్లాస్టిక్ రహితంగా పర్యావరణాన్ని కాపాడే దిశగా ప్రయత్నం చేస్తూ పేపర్ ప్లేట్లు గాని, ప్లాస్టిక్ గ్లాసులు గాని వాడకుండా మోదుగు ఇస్తార్లలో భోజనం వడ్డిస్తున్నామని తెలియజేశారు. ఈ మంచి కార్యక్రమా నికి దాతలు సహకరించాలని కోరారు. అమ్మ వారి ఆశీస్సులు ఎల్లవేళలా భక్తులు పైన ఉండాలని ప్రార్థిస్తున్నామని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో భక్తులు అధిక పాల్గొన్నారు.

## అకాల వర్షం అపార నష్టం

**సూర్య చందుర్తి**

చమతి మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో శుక్రవారం కురిసిన అకాల వర్షానికి పంట పొలాలు దెబ్బతిని రైతులకు అపార నష్టం వాటిల్లింది. అకాల వర్షంతో పాటు స్వల్ప వడగండ్ల వాన కురవడంతో చేతి కందిన పంట పొలాలో ధాన్యము గింజలు నెల రాలి అలాగే పంట పొలాలు నేలకొరిగి పంట నష్టం జరగడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని నాయకులు కోరుతున్నారు.

# కేంద్రమిచ్చిన స్మార్ట్ సిటీ నిధులతోనే కరీంనగర్ పట్టణ ముఖచిత్రం మారింది

## - 800 కోట్ల తో కరీంనగర్ ని అభివృద్ధి చేసిన ఘనత కేంద్ర ప్రభుత్వానిదే

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కేంద్రమిచ్చిన స్మార్ట్ సిటీ హెూదాతో కరీంనగర్ రూపురేఖలు, ముఖచిత్రం మారిపోయిందని, దాదాపు 800 కోట్ల కేంద్ర ప్రభుత్వ నిధులతో పట్టణంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని , కరీంనగర్ ని అభివృద్ధి చేసిన ఘనత కేంద్ర ప్రభుత్వానికి, పార్లమెంటు సభ్యులు, కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ కే దక్కుతుందని బిజెపి నేతలు వ్యాఖ్యానించారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం రోజున కరీంనగర్లోని ఎస్ బి ఎస్ ఫంక్షన్ హాల్ లో కరీంనగర్ పట్టణ నాయకుల కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు, డి శంకర్ , మాజీ జిల్లా అధ్యక్షులు బాసర సత్యనారాయణ రావు మాజీ డిప్యూటీ మేయర్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిలపు రమేష్, కోమల ఆంజనేయులు, బంగారు రాజేంద్రప్రసాద్, మాజీ ఎంపీపీ వాసాల రమేష్, పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, సీనియర్ నాయకులు కన్నబోయిన ఓదెలు, మహిళా మోర్చా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ లు మాట్లాడి, కరీంనగర్ పట్టణ బిజెపి శ్రేణులకు నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ముఖ్యంగా కరీంనగర్ కార్పొరేషన్ ఎలక్షన్లు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. కరీంనగర్ పట్టణంలోని ప్రధాన రహదారులు, పలు ప్రాంతాల్లోని అంతర్గత రోడ్లు , డ్రైనేజీలు ,



నూతన నిర్మాణాలను స్మార్ట్ సిటీ కింద చెప్పటం జరిగిందని, పదేళ్లుగా కరీంనగర్ లో జరిగిన అభివృద్ధి అంతా కేంద్రం ఇచ్చిన నిధులతోనేనని, ఈ నిధులను సాధించడం కోసం కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ఎంతో కృషి చేశారన్నారు. కరీంనగర్ పట్టణ అభివృద్ధి కోసం బిజెపి కట్టుబడి ఉందన్నారు. ప్రధానంగా కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందని తెలిపారు. ఇటీవలే కేంద్రమంత్రి కట్టర్ చేతుల మీదుగా అమృత్ పథకం కింద కరీంనగర్ హౌసింగ్ బోర్డ్ లో 24 గంటల మంచినీటి సదుపాయాన్ని ప్రారంభించుకోవడం జరిగిందని, త్వరలో కరీంనగర్ పట్టణ వ్యాప్తంగా ప్రజలకు 24 గంటల మంచినీటి సౌకర్యాన్ని అందించడం కోసం కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ తగిన కృషి చేస్తున్నారన్నారు. ఇన్నేళ్లుగా కరీంనగర్ పట్టణ అభివృద్ధి బిజెపి కంకణం కట్టుకుని పనిచేస్తుంటే గత బిఆర్ఎస్ ప్రభుత్వం , నేటి ప్రభుత్వం చేతులు ముడుచుకొని కూర్చుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలైనా కరీంనగర్ పట్టణ అభివృద్ధి కోసం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఘాటుగా విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు విశ్వసించడం లేదని , ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలతో ఇది తేటతెల్లమైందని, రోజురోజుకీ కాంగ్రెస్ గ్రాఫ్ దారుణంగా పడిపోతుందన్నారు. అధికారంలోకి రావడం కోసం కాంగ్రెస్ అడ్డగోలు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేయడంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్ర ప్రజా వ్యతిరేకత మొదలైందన్నారు . ఇక బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల్లో పోటీ చేయడానికే భయపడుతుందని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయలేక తోక ముడిచిందన్నారు. ప్రస్తుతం బిఆర్ఎస్ ఓ ఔటేటెడ్ పార్టీగా మారిందన్నారు. ప్రజలంతా బిజెపి మోడీ నాయకత్వాన్ని, పాలనను కోరుకుంటున్నారన్నారు. కరీంనగర్లో బిజెపి బలంగా ఉందని, స్థానికంగా కేంద్ర మంత్రి ఉన్నారని , జరగబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎలక్షన్ లో బిజెపి శక్తి చాటి చెప్పడానికి పార్టీ నాయకులు కార్యకర్తలు సిద్ధం కావాలన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ పై కాషాయ జెండా రెపరెపలాడే లక్ష్యంతో బిజెపి శ్రేణులంతా పనిచేయాలన్నారు. ఇట్టి సమావేశంలో బిజెపి జిల్లా నాయకులు, వివిధ మోర్చాల అధ్యక్షులు , తాజా మాజీ కార్పొరేటర్లు, కరీంనగర్ జోన్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్చార్జులు, పోలింగ్ బూత్ బాధ్యులు , పట్టణ ముఖ్య నేతలు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న పేరు పెట్టాలి.

## - మోకు దెబ్బ రాష్ట్ర యువత ఉపాధ్యక్షుడు నరస గౌడ్

**సూర్య, సెంటినరీ కాలనీ**

జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెట్టాలని కమాన్ పూర్ మండలం రొంపి కుంట గ్రామానికి చెందిన సర్దార్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ రాష్ట్ర యువత ఉపాధ్యక్షుడు కోలనరసగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం కమాన్ పూర్ మండలం నుండి జనగామ కు సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంక్షేమ సంఘం నాయకులు తరలి వెళ్లారు. జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న జనగామ జిల్లాగా నామకరణం చేయాలని గౌడ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన ఒకరోజు నిరాహార దీక్షకు సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంక్షేమ సంఘం తరఫున రాష్ట్ర అధ్యక్షుడు జాగిరి అంజి గౌడ్ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి గౌడ సంఘం నాయకులు తరలి వెళ్లడం జరిగింది. జనగామ జిల్లాలో జరిగిన ఒక రోజు నిరాహార దీక్ష కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు సంబంధించిన నాయకులు దీక్షలు కూర్చోవడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర యూత్ ఉపాధ్యక్షులు కోల నర్సాగౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ లో ప్రకటించిన హామీలో భాగంగా జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న పేరును పెట్టాలని డిమాండ్ చేయడం జరిగింది. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన గీతా కార్మికులకు పదివేల పది లక్షల ఎక్స్ గ్రేషియా వెంటనే అమలు చేసి గత రెండు సంవత్సరాల నుంచి పెండింగ్లో ఉన్న ఎక్స్రేషియా విడుదల చేసి తాడిచెట్టు ప్రమాద బాధితులను ఆదుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది . దాంతోపాటు గత ప్రభుత్వం బీసీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ నుంచి అందించిన గీతా కార్మికులకు తక్షణ ఆర్థిక సహాయం కింద వచ్చే మొత్తం గాయపడ్డ వారికి 15000 అదేవిధంగా మరణించేవారికి వచ్చే 25 వేల రూపాయలను కార్యక్రమాన్ని పునరుద్ధరించి గీతా కార్మికులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. దాంతోపాటు మేనిఫెస్టోలో ప్రకటించిన మరో కార్యక్రమం గ్రామాల్లో బెల్ట్ షాపులు త్వరలో నిషేధించి గీతా కార్మికులకు న్యాయం చేయాలని కోరడం జరిగింది. ఈరోజు జరిగిన సమావేశంలో తీర్మానం ప్రకారం ఏప్రిల్ 2 సర్వాయి పాపన్న వర్ధంతి లోపు సర్వాయి పాపన్న జిల్లా ప్రకటించకుంటే గౌడ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో భాగంగా చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మెడగొని బుచ్చయ్య గౌడ్ , రాష్ట్ర యూత్ ఉపాధ్యక్షులు కోల నర్సాగౌడ్ ,రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పల్లెర్ల శారద గౌడ్, రాష్ట్ర యూత్ సహాయ కార్యదర్శి ఇల్లంతా అంజిబాబు గౌడ్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కత్తి ప్రభాకర్ గౌడ్ కరీంనగర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లర్ల కొమురయ్య గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల సదానంద గౌడ్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షురాలు బత్తిని నాగమణి గౌడ్ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి గండి మమత గౌడ్ పెద్దపల్లి జిల్లా యూత్ ఉపాధ్యక్షులు భూషణవేన అఖిలేష్ గౌడ్ జిల్లా నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు గౌడ్ జిల్లా కార్యదర్శి రావుల రాజు గౌడ్ జిల్లా నాయకులు పంజాల రవి గౌడ్ పాల్గొని ఒకరోజు దీక్ష కార్యక్రమంలో కూర్చోవడం జరిగింది కార్యక్రమం అనంతరం దీక్ష నిర్వాహకులు అంబాల నారాయణ గౌడ్ సంక్షేమ సంఘం నాయకులకు నిమ్మరసం ఇచ్చే దీక్ష నిర్మించడం జరిగింది.

## ప్రశాంతంగా ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో శుక్రవారం పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఇది ఇలా పరిషత్ పాఠశాలలో 147 మంది విద్యార్థులకు గాను 147 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. ఇక్కడ రంగాపూర్, జూలపల్లి , రొంపి కుంట, కమాన్ పూర్ జిల్లా పరిషత్ పాఠశాల పదో తరగతి విద్యార్థులు పరీక్షలు రాయడం జరిగింది. ఈ పరీక్షా కేంద్రాలకు డిపార్ట్మెంటల్ ఆఫీసర్ గా జక్కం శ్రీనివాస్, చీఫ్ సూపర్డెంట్ గా ఇరువురాళ్ల ఓదెలు వ్యవహరించారు . పరీక్ష కేంద్రాల వద్ద ఎస్సై కొట్టే ప్రసాద్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.



## ఉచిత వైద్య శిబిరానికి స్పందన

**సూర్య, హుజురాబాద్.**

హుజురాబాద్ మున్సిపల్ కార్యాల యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి స్పందన లభించింది. మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య శ్రీరామ ఆస్పత్రి ల ఆధ్వర్యంలో జరిగిన శిబిరంలో వైద్యులు డాక్టర్ ఎం. శ్రీకర్ కార్మికులకు ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్ష నిర్వహించి మందులు అందజేశారు. వేసవికాలంలో ఆరోగ్యం పట్ల షుగర్ వ్యాధిగ్రస్తులు తగిన జాగ్రత్త లు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య, శ్రీరామ ఆస్పత్రి యాజమాన్యం నంబి భరణి కుమార్, ముష్కే శ్రీనివాస్, పూరి, సతీష్, తిరుపతి, సునీత, ఐశ్వర్య, అంజలి, శిరీష, సంధ్య, దీపిక పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలం బాట కార్యక్రమం

**సూర్య,రాయికల్**



రాయికల్ సెక్షన్ పరిధి లోని సింగరావుపేట, వడ్డేలింగాపూర్ సెక్షన్ పరిధి లోని భూపతిపూర్ గ్రామాలలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలం బాట కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏ. డి ఈ.సింధూర్ శర్మ, ఏ.ఈ.లు నవీన్ తుమ్మల,రాజేశం లు రైతులకు అవగాహన కల్పించారు.వ్యవసాయ మోటార్లకు కెపాసిటర్ల అమరిక అవసరం,విద్యుత్ సామగ్రిని వాడేటప్పుడు తీసుకోవాల్సిన భద్రతా జాగ్రత్తలు,చెడిపోయిన ట్రాన్స్ఫార్మర్లను రైతు మిత్ర వాహనం ద్వారా మాత్రమే విద్యుత్ శాఖ మార్పిడి చేస్తుందనీ,దీని కోసం ఎవరికీ డబ్బు ఇవ్వనవసరం లేదని రైతులకు అవగాహన కల్పించారు.వేసవి కాలంలో నిరంతరమైన,నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం తీసుకుంటున్న చర్యలు రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో సబ్ ఇంజినీర్లు సంతోష్,రాజు,శ్రీనివాస్ ఇతర విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామస్థుల ఫిర్యాదు తో మురికి కాలువను పరిశీలించిన ఎంపీడీవో, ఎంపివో

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం పన్నూరు గ్రామ పంచాయతీ పరిధిలోని శివరాం నగర్ లో మురికి కాలువను శుక్రవారం ఎంపిడివో బద్రి శైలజ రాణి, ఎంపీవో దేవరకొండ ఉమేష్ లు పరిశీలించారు. గ్రామస్థులు మైలారం శ్రీనివాస్, ఆవుల గురుమూర్తి, మామిడాల సందీప్, సాగర్, పొన్నం రవీందర్ మురికి కాలువతో ఇబ్బందులు ఉన్నాయని ఫిర్యాదు చేసిన విషయం విధితమే. దీంతో వారు మురికి కాలువను పరిశీలించి అందులో ఉన్న మట్టిని తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లాలని సెక్రటరీ భూక్య ప్రేమలత ను ఆదేశించారు. పాల్గొన్నారు.

## సామూహిక గీతా పారాయణానికి తరలి రండి.

**సూర్య, సెంటినరీ కాలనీ**



వేదమంత్రాలకు నిలయమైన మంత్రపురి మంథనిలో జరిగే సామూహిక గీతా పారాయణానికి తరలిరావాలని పలువురు నాయకులు కోరారు. సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో మంథనిలో 5000 మంది భక్తులతో జరిగే సామూహిక గీతా పారాయణం లో హిందూ బంధువులందరూ పాల్గొని విజయవంతం చేయాలని 8వ కాలనీ బి ఎం ఎస్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన పాత్రికేయ సమావేశం నిర్వహించడం జరిగింది.అనంతరం భగవద్గీత పారాయణం పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మంతెన శ్రీనివాస్, విక్రమసింహారావ్, కృష్ణమూర్తి, అశోక్,ఆవుల రాజేష్ యాదవ్,ముత్యాల బాలయ్య, మూకిరి రాజు,ఆకుల శశికుమార్, దాసరి శ్రీనివాస్,మారేపల్లి శ్రీనివాస్, ఐలవేని అనిల్ కుమార్,అంకం కుమార్,ఆకుల కుమార్ గౌడ్,నాగుల మల్యాల రాజమొగిలి,హనుమాన్ దేవాలయ పూజారి సుమంత్ లు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పది పరీక్షలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పదవ తరగతి మొదటి రోజు పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. తొలి రోజు 99.87 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. మొదటి రోజు తెలుగు పేపర్ పరీక్ష కు 7388 మంది విద్యార్థులు హాజరు కావల్సి ఉండగా 7379 మంది విద్యార్థులు హాజరయ్యారు. 3 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 15 సెంటర్లను, అసిస్టెంట్ కమిషనర్ పరీక్షల విభాగం 3 సెంటర్లను, జిల్లా విద్యాశాఖ అధికారి 6 పరీక్షా కేంద్రాలను సందర్శించారు.

# బడ్జెట్‌లో మంథనికి మొండిచేయి చూపిన మంత్రి

- ఎన్నికల్లో చేసిన వాగ్దానాల నెరవేర్చేందుకు పైసా కేటాయించలే
- కాంగ్రెస్ పార్టీ అనాలోచిత విధానాలతో గోదావరి, మానేరు తీర పంటలు ఎండుతున్నాయి
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**సూర్య మంథని**



అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం మంత్రి శ్రీధర్‌బాబుకు కల్పించిన మంథని ప్రజలకు తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో ఆయన మొండి చేయి చూపించారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. శుక్రవారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలో దుద్దిళ్ల కుటుంబానికి 40ఏండ్లు అవకాశం కల్పించారని, ఈనాటికి మంత్రికి ఐదుసార్లు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించిన మంథని నియోజకవర్గానికి బడ్జెట్‌లో ఒక్కరూపాయి కేటాయించకపోగా ఈప్రాంత ప్రజలకు మంత్రిగా చేసిందేమీ లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కాళేశ్వరం ప్రాజెక్టు కింద భూములు కోల్పోయిన నిర్వాసితులకు నష్టపరిహారం ఇప్పిస్తామని మాట ఇచ్చారని, కానీ బడ్జెట్‌లో మాత్రం కేటాయింపులు చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. నియోజకవర్గంలో ప్రసిద్దిగాంచిన పుణ్యక్షేత్రం, అనేక ఔషదమూలికలు లభించే రామగిరి ఖిల్లాను అభివృద్ధి చేస్తానని, ఈ ప్రాంతంలో విద్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తానని మెడికల్ కళాశాల తీసుకువస్తానని హామీ ఇచ్చారన్నారు. ప్రభుత్వం రాగా సీఎం రేవంత్‌రెడ్డి తన నియోకవర్గానికి మెడికల్‌కళాశాల తీసుకువెళ్లాడే కానీ ఆయన పక్కనే కూర్చుండే మంత్రి మాత్రం తన నియోజకవర్గానికి మెడికల్‌కళాశాలను మంజూరీ చేయించలేక పోయారని ఎద్దేవా చేశారు. పోతారం లిఫ్ట్ అయితే ఈ ప్రాంత ప్రజలకు సాగునీరు అందుతుందనే ఆలోచనతో ఆనాడు సింగరేణి అధికారులతో మాట్లాడటం జరిగిందని, ఆనాడు ప్రతిపాదనలు కూడా చేశామని ఆయన గుర్తు చేశారు. కానీ మంత్రిగా పోతారం లిఫ్ట్ గురించి ఊసే ఎత్తకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. చిన్న కాళేశ్వరంను ఏడాదిలోగా పూర్తి చేస్తామని మంత్రి హెూదాలో మాట్లాడి ఇప్పటి వరకు ప్రతిపాదనలు చేయకపోగా ఒక్క ఎకరం భూమి కూడా సేకరణ చేయలేదన్నారు. ఎమ్మెల్యేగా మంత్రిగా పదవులను వాడుకుంటున్నాడే తప్ప ఈ నియోజకవర్గంలో 80శాతం ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ, అగ్రవర్ణాల్లోని పేదల గురించి ఆలోచన చేయడం లేదని, వారి సంక్షేమానికి బడ్జెట్‌లో రూపాయి కేటాయించ లేదని విమర్శించారు. బీడు భూములను సస్య శ్యామలం చేసిన కాళేశ్వరం ప్రాజెక్టును కావాలనే బదనాం చేసి నిర్వీర్యం చేసేందుకు కుట్రలు చేశారన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పక్కనే ఉండే మంత్రి వంత పాడకుండా ఈ ప్రాంత రైతుల గురించి ఆలోచన చేస్తే కాళేశ్వరం ప్రాజెక్టు ఎడారిగా మారేది కాదన్నారు. కేవలం ఇసుక దందాను కొనసాగించుకోవడానికే కాళేశ్వరం ప్రాజెక్టును నిర్వీర్యం చేయాలని చూస్తున్నారని అన్నారు. అయితే ఇటీవల నీటి పారుదల శాఖ మంత్రి కాళేశ్వరం ప్రాజెక్టు సేఫ్ అని ప్రకటించారని, అయితే కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ఎవరి మాటలు నమ్మాలో అర్థం కావడం లేదన్నారు. ఒకవైపు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి స్వయంగా తమకు అప్పు పుట్టడం లేదని, తమను ఎవరూ నమ్మడం లేదంటూ మాట్లాడిన తీరు రాష్ట్ర పరువు పోయిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు ఐటీ మంత్రిగా పది మందికైనా ఉద్యోగాలు ఇప్పించాలని అడుగుతూనే ఉన్నామన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా ఒక్క కుటుంబానికి ఇన్నేండ్ల అవకాశం కల్పిస్తే కనీసం ప్రజల కోసం ఏదైనా చేయాలనే ఆలోచన చేయకపోవడం బాధాకరమన్నారు. రెండుసార్లు మంత్రిగా ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో మంథని ప్రాంత అబివృద్ధికి ఒక్కరూపాయి కేటాయించకపోవడం ఈ ప్రాంత ప్రజలపై ఎంతప్రేమఉందో అర్థం అవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆనాలోచిత విధానాలతో గోదావరి, మానేరు తీర ప్రాంతాల్లోని పంటలకు నీళ్లు లేక ఎండిపోతున్నాయని ఆయన పేర్కొన్నారు. బీద ప్రజల అభ్యున్నతి కోసం ఎన్ని ఆటంకాలు సృష్టించినా ప్రజల పక్షానే ఉంటూ పోరాటం చేస్తామన్నారు. అనంతరం మంథని పట్టణంలోని రాజాగృహాలో మంథని నియోజకవర్గంలోని అన్ని మండల నాయకులతో 23న కరీంనగర్‌లో జరిగే భీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వ కుంట్ల తారక రామా రావు సమావేశం గురించి నాయకులకు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ దిశా నిర్దేశం చేశారు.

# కోనరావుపేట మండలంలో ఇండో-జర్మనీ బృందం పర్యటన

- అక్రాట్ ప్రాజెక్ట్ సాంకేతిక పనుల పరిశీలన

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలంలోని మామిడిపల్లి, మంగళపల్లి, నాగారం, రామన్నపేట గ్రామాల్లో శుక్రవారం ఇండో-జర్మనీ బృందం సభ్యులు పర్యటించారు. అట్రాట్ ప్రాజెక్టు సాంకేతిక పనులను పరిశీలించారు. జర్మనీ ఫెడరల్ ఆహార మరియు వ్యవసాయ మంత్రిత్వ శాఖ మరియు ఫ్రౌన్హోఫర్ హెయిన్‌రిచ్ హర్జ్ ఇన్‌స్టిట్యూట్ (HHI) బృందం, రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు అగ్‌హబ్ బృందం కలిసి జిల్లాలో పర్యటించి ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్‌కి చెందిన రైతుల పొలాలను పరిశీలించారు. ఈ సందర్శన ద్వారా అక్రాట్ ప్రాజెక్టు కింద రైతులు ఆమోదిస్తున్న సాంకేతిక పరిజ్ఞానాలపై అవగాహన పొందడం మరియు ఆ సాంకేతిక పరిజ్ఞానాల ద్వారా రైతులు పొందుతున్న లాభాలను సమీక్షించడం లక్ష్యంగా ఉందన్నారు. ఫెడరల్ మంత్రిత్వ శాఖ ఆసియా విభాగం ప్రధానిగా పనిచేస్తున్న మిస్. రిబెక్కా రిడ్డర్ మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు విజయవంతంగా అమలులోకి రాగలుగుతున్నందుకు రైతులు, స్టార్టప్స్, శాస్త్రవేత్తలు మరియు బ్యాంకుల మధ్య ఉన్న సమన్వయం కీలకంగా ఉందని అభిప్రాయపడ్డారు. ఫ్రౌన్హోఫర్ హెచ్ హెచ్ఐ నుండి డాక్టర్ సెబాస్టియన్,డాక్టర్ రఘు చలిగంటిలు ప్రాజెక్టు పురోగతిపై సంతృప్తిని వ్యక్తం చేశారు. నాబార్డ్ డీజీఎం శ్రీకాంత్ ప్రాజెక్టుపై ప్రశంసలు వ్యక్తం చేశారు. ఈ బృందంలో PJTAU పీజేటీఏయు పరిశోధన డైరెక్టర్ డాక్టర్ బలరామ్, అగ్‌హబ్ సీఈఓ విజయ్ నడిమింటి, (ACRAT) అక్రాట్ ప్రాజెక్టు మేనేజర్ ముకేశ్ రామగోని, సేవ్స్ ప్రతినిధి కృష్ణ, నాబార్డ్ కరీంనగర్ డిడియం జయప్రకాష్, దిలీప్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో అవస్తవాలు సృష్టిస్తే చర్యలు తప్పవు

**సూర్య వేములవాడ**

గతంలో గొడవ పడిన వీడియోలు ప్రస్తుతం వైరల్ చేస్తున్న వారిపై చర్యలు తప్పవని వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ హెచ్చరించారు. వేములవాడ దర్గాకు తలం వేస్తున్నట్లు వస్తున్న వీడియో గతంకి సంబంధించినదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ వేములవాడ దేవసానంలోని దర్గాకు తాళం వేస్తున్నట్లు వస్తున్న వీడియో గతంకి సంబంధించి నది కానీ కొంత మంది ఈ మధ్యే జరిగింది అంటూ సామాజిక మాధ్యమా ల్లో వైరల్ అవుతున్న వీడియో అవాస్తవం అనారు గతంలో జరిగిన సన్ని వేశాన్ని ప్రస్తుతం జరిగినట్టుగా సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేస్తూ, తప్పుదోవ పట్టిస్తున్నారని,వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పూర్తి సమాచారం తెలుసుకోకుండా ప్రవర్తించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని,ప్రజలు సోషల్ మీడియా వేదికగా వచ్చే అవస్తవాలు నమ్మవద్దని వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ తెలిపారు.

## ఇంటర్నేషనల్ ఉగాది పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య,రాయికల్**



అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అంద జేయనున్న ఉగాది స్వర్ణ నంది,ఇంటర్నేషనల్ సేవా స్ఫూర్తి అవార్డు,పవర్ ఆఫ్ పురస్కారాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ సంస్థ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గంగాధరి సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. 64 కళల్లో ప్రతిభ కలిగిన స్త్రీ,పురుషులకు అవార్డ్స్ కోసం మార్చి 28వ తేదీ లోపు దరఖాస్తు తెసుకోవాలన్నారు. ఎంపికైన వారికి ఏప్రిల్ 5న తరుణి బంకెట్ హాల్ లో ముఖ్య అతిథుల చేతుల మీదుగా అవార్డు ప్రధానం చేయనున్నట్లు పేర్కొన్నారు. మరిన్ని వివరాల కోసం 6302908528 నెంబర్ ను సంప్రదించాలని తెలిపారు.

## పదవ తరగతి పరీక్షలకు 100 శాతం హాజరైన విద్యార్థులు

- మంథని మండల విద్యాధికారి ఎం. లక్ష్మి

**సూర్య మంథని**



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్షలకు మంథని పట్టణంలో 100శాతం విద్యార్థులు హాజరైనట్లు మండల విద్యాధికారి ఎం.లక్ష్మి తెలిపారు. శుక్రవారం ప్రారంభమైన పరీక్షలకు మంథనిలో రెండు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. మంథనిలోని గురుకుల సంక్షేమ బాలుర పాఠశాలలో ఒక కేంద్రం, జిల్లా పరిషత్ హై స్కూల్ బాలురలో ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. గురుకుల పాఠశాలలో 257 మంది విద్యార్థులకు 257 మంది విద్యార్థులు, జెడ్పిహెచ్ఎస్ బాలురలో 197 మంది విద్యార్థులకు 197 మంది విద్యార్థులు 100శాతం హాజరయ్యారనీ మండల విద్యాధికారి లక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు.

## కన్నాల మెయిన్ రోడ్డుకు ఇరువైపులా చెట్ల పొదలు తొలగింపు

**సూర్య మంథని**



మంథని మండలం కన్నాల గ్రామ పంచాయతీని ఆకస్మికంగా గురు వారం నాడు తనిఖీ చేసిన జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు కన్నాల మెయిన్ రోడ్డుకు ఇరువైపులా చెట్ల పొదలను తొలగించారు. కన్నాల మెయిన్ రోడ్డు నుండి సిద్ధపల్లిరోడ్డుకు ఇరువైపులా మొలచిన పిచ్చి మొక్కలు, రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్లను ఫ్రంట్ బ్లేడు ట్రాక్టర్‌తో తొలగించారు. ఇట్టి పనులను మంథని డివిజనల్ పంచాయతీ అధికారి కె.సతీష్ కుమార్ పరిశీలనలో, కన్నాల పంచాయతీ కార్యదర్శి మధుకర్ పర్యవేక్షణలో నిర్వహించారు.

## అలోక్ హైస్కూల్లో షీ టీం అవగాహన సదస్సు

**సూర్య మంథని**



మంథని పట్టణంలోని అలోక్ హై స్కూల్లో రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు షీ టీం వారు అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా షీటీం ఇంచార్జ్ ఎస్ఐ లావణ్య మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై, యాంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో, కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని, ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు, విద్యార్థులు భయపడకుండా 63039 23700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు,లోన్ యాప్స్‌కు గురవుతున్నారని, వాటి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్‌కు డయల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ సభ్యులు స్నేహలత, మౌనిక, సురేష్ మరియు ప్రిన్సిపాల్ శ్రీకాంత్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గురుకులాలపై మారని ప్రభుత్వం వైఖరి..

**సూర్య సిరిసిల్ల టౌన్**



నిజామాబాద్ జిల్లాలోని గురుకుల హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్ జరిగి 23 మంది విద్యార్థులకు అస్వస్థతకు గురయ్యారని శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయ కులు కంచర్ల రవి గౌడ్ కాంగ్రెస్ ప్రభుత్వంపై మండి పడ్డారు. నిజామాబాద్ జిల్లా వర్ని మండలం కోటయ్య క్యాంపస్ లోని ఎస్సీ సంక్షేమ హాస్టల్లో ఆహారం కలుషితం కావడంతో 23 మంది విద్యార్థులు అస్వస్థతకు గుర య్యారని,బుధవారం ఉదయం హాస్టల్లో పప్పు అన్నం తిన్న విద్యార్థులు, ఉదయం 11 గంటలకు వాంతులు చేసుకున్నారని, వారిని చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని అన్నారు. కాంగ్రెస్ నాయకులు అసెంబ్లీ లో గురుకులాల పిల్లలను అద్భుతంగా చూసుకుంటున్నామని చెప్పిన మాటలు ఉత్తి మాటలే అని,క్షేత్ర స్థాయిలో పరిస్థితి దారుణంగా ఉందని విద్యార్థుల తల్లితండ్రులు విమర్శిస్తున్నారు. విద్యాశాఖ ముఖ్యమంత్రి వద్దనే ఉన్న విద్య సమస్యలు పట్టించుకున్న దాఖలాలు లేవని అన్నారు. విద్యార్థుల పై కాంగ్రెస్ ప్రభుత్వం సవితి తల్లి ప్రేమ చూపిస్తుందని,ముఖ్యమంత్రి డిల్లికి పోయే శ్రద్ధ విద్యార్థులపై లేదని అన్నారు. ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించి సంఘటనకు కారణమైన అధికారులపై చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్ నాయకులు ముగ్దం అనిల్ గౌడ్,సమాల శ్రీకాంత్,గడ్డం రాకేశ్, కస్తూరి సాయి,అసిం,అక్రం,వెంకటేష్ పాల్గొన్నారు.

